ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -277 | పేజీలు - 8 వెల - 03/- | గురువారం 22 జనవరి 2026

## ఏపీలో క్లీన్ - టెక్ పెట్టుబడులకు
# నూతన అవకాశాలు

### భారత్ - ఇజ్రాయెల్ ఆర్థిక సహకారానికి దావోస్ వేదిక
### ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి నిర్ బార్కాట్‌తో సీఎం చంద్రబాబు భేటీ




అమరావతి,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
భారత్ – ఇజ్రాయెల్ ఆర్థిక సహకారానికి దావోస్ వేదికని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏపీలో క్లీన్ – టెక్ పెట్టుబడులకు నూతన అవకాశాలున్నాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం దావోస్‌లో ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి నిర్ బార్కాట్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇజ్రాయెల్‌తో విస్తృతంగా చర్చించామని చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. రక్షణ, ఏరోస్పేస్, యూఏవీ రంగాల్లో భారత్ – ఇజ్రాయెల్ భాగస్వామ్యంపై చర్చించినట్లు తెలిపారు. అలాగే సెమీ కండక్టర్, క్వాంటమ్ టెక్నాలజీలో సహకార అవకాశాలతో పాటు నీటి శుద్ధి, భూగర్భ జలాల నాణ్యతపై ఇజ్రాయెల్ నైపుణ్యం, వినియోగంపైనా చర్చించినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అదే విధంగా.. మెడికల్, విద్య, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో మిగతా 2లో...



## ఏడాదిన్నర తరవాత
# పాదయాత్ర

### ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో భేటీలో జగన్ వెల్లడి

**అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం**
**కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**
**వైకాపా ఉండగా రోజుకో బటన్ నొక్కే వాడిని**
**ఇక ఏడాదిన్నర తరవాత పాదయాత్రతో ప్రజల్లో ఉంటా**
**ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి పరాభవం తప్పదు**

అమరావతి,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కూటమి పాలన ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు. కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఏలూరుతోనే పాదయాత్ర మొదలవుతుందని అన్నారు. ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి జయ ప్రకాశ్, కారుమూరి సునీల్, కార్యకర్తలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకోవడంతో పాటు తాజా మిగతా 2లో...

## ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం...

**దావోస్‌లో వ్యాపార దిగ్గజాలతో లోకేశ్ చర్చలు**
**దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో మంత్రి లోకేశ్ బిజీబిజీ**
**విశాఖలో టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్ కు జెరోధాకు ప్రతిపాదన**
**గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి పై జపాన్ సంస్థ 'జెరా'తో కీలక చర్చలు**

అమరావతి,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడులను ఆకర్షించడం, రాష్ట్రాన్ని టెక్నాలజీ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో కీలక కేంద్రంగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ, విద్య, ఆర్‌టీజీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో తన పర్యటనను వేగవంతం చేశారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో భాగంగా మిగతా 2లో...



## కార్యకర్త ఇంటికి పవన్

**ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి పరామర్శ**
**ప్రమాదబీమా చెక్కు అందచేత**

విజయవాడ,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
రోడ్డు ప్రమాదంలో చనిపోయిన జనసేన కార్యకర్త వసంతరాయలు కుటుంబాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరామర్శించారు. పార్టీ క్రియాశీల బీమా చెక్‌ను మృతుని కుటుంబానికి స్వయంగా అందజేశారు. ఈ మేరకు ఆయన కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం పెద చందాల గ్రామంలో బుధవారం పర్యటించారు. చందు వీర వెంకట వసంతరాయలుమిగతా 2లో...



## మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ



**రెగ్యులర్ బెయిల్ కోసం సుప్రీంను ఆశ్రయించిన కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప**
**రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించిన సుప్రీంకోర్టు**
**ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచన**

ఏపీ మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీంకోర్టులో తీవ్ర నిరాశ ఎదురైంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, బాలాజీ గోవిందప్ప తమ డిఫాల్ట్ బెయిల్ ను రెగ్యులర్ బెయిల్ గా మార్చాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు, నిందితులకు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాల్సింది ట్రయల్ కోర్టేనని స్పష్టం చేసిన ధర్మాసనం, మిగతా 2లో...

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకు...
# నో వర్క్..నో పే !

### స్పీకర్ల మహాసభలో అయ్యన్నపాత్రుడు

**'నో వర్క్.. నో పే' విధానం అమలు చేయాలన్న అయ్యన్న**
**సభకు రాకుండా జీతాలు తీసుకోవడం సరికాదని వ్యాఖ్య**




లక్నో,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
శాసనసభకు ఒక్క రోజు కూడా హాజరు కాకుండా కొందరు ఎమ్మెల్యేలు జీతభత్యాలు తీసుకుంటున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. నో వర్క్.. నో పే' అనే విధానం చట్టసభల్లోనూ రావాలని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా చట్టం చేయాలని.. దానికి సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని ఆయన ప్రతిపాదించారు. ఆయా విభాగాల్లో ఉద్యోగులు విధులకు హాజరు కాకపోతే.. సంబంధిత అధికారులు క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం సహా వారి వేతనాలు నిలిపి వేస్తున్నారన్నారు. మరి తాము ఎన్నుకున్న ఎమ్మెల్యేలు సభకు రానప్పుడు ఎందుకు చర్యలు తీసుకోరని ప్రజలుమిగతా 2లో...

## యువ సంపన్నుల జాబితాలో భారత్ టాప్

**యువ సెంటీమిలియనీర్ల జాబితాలో చైనా, యూకేను అధిగమించిన భారత్**
**ఈ జాబితాలో భారత్ నుంచి 201 మంది యువ పారిశ్రామికవేత్తలు**
**'ఇండియాస్ యూ40 క్యాపిటల్'గా నిలిచిన బెంగళూరు నగరం**
**జాబితాలోని 83 శాతం మంది తొలితరం వ్యాపారవేత్తలే!**
**సాఫ్ట్‌వేర్ రంగం నుంచి అత్యధికంగా 40 మందికి చోటు**



# ఫాలోఅప్ చేస్తాం

**హైదరాబాద్‌లో డబ్ల్యూఈఎఫ్ పెట్టుబడుల కొనసాగింపు సదస్సు**
**ఏటా జులైలో నిర్వహణ : దావోస్ 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన**
**ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన బిజినెస్ లీడర్స్**
**అదే వేదికపై తెలంగాణ లైఫ్ సైన్సెస్ పాలసీ ఆవిష్కరణ**
**వాణిజ్య సదస్సులో సీఎంతో సినీ నటుడు చిరంజీవి భేటీ**

హైదరాబాద్**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్)లో జరిగే ఒప్పందాల అమలు కోసం ఇకపై ఏటా హైదరాబాద్‌లో ఫాలో–అప్ సదస్సులు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏటా జులై మాసంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని దావోస్ వేదికగా బుధవారం జరిగిన 'జాయిన్ ది రైజ్' కార్యక్రమంలో ప్రకటించారు.



ఈ ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం పెట్టుబడుల ఒప్పందాలు, వ్యాపార వాణిజ్య నిర్ణయాలకు ఒక సంవత్సరం చాలా ఎక్కువ సమయమని అన్నారు. అందుకే ప్రతీ యేడాది జులై లేదా ఆగస్టులో హైదరాబాద్‌లో ఫాలో–అప్ సదస్సు నిర్వహించాలని వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధులకు ఆయన సూచించారు. కాగా ప్రపంచంలోనే తొలి బ్యూటీ–టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (జీసీసీ)ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తామని లోరియల్ సంస్థ ప్రకటించింది.మిగతా 2లో...




## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

**అమెరికాలో ఆర్థికంగా ఎంతో అభివృద్ధి సాధించాం**
**గ్రీస్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్**

దావోస్,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
ఐరోపా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు. మిగతా 2లో...

# ఏడాదిన్నర తరవాత పాదయాత్ర

**(మొదటి పేజీ తరువాయి)**

రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించి కేడర్‌కు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది. విద్యార్థులు, రైతులు, యువత, అక్కచె÷-లలెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం. జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది. జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు. ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని అన్నారు. ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతాను. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. ఈరోజు పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావరంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పాలనంతా అబద్దాలు మోసాలే.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్ ఉన్నప్పుడే బాగుండేది, ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్
కష్టాలున్నా ప్రజలను ఇబ్బందిపెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్దాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. ఇక, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎనిమిది క్వార్టర్లు పెండింగ్‌లో పెట్టారు. రూ.5600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.700 కోట్లు ఇచ్చారు. వసతి దీవెన కింద రూ.2200 కోట్లు బకాయి పెట్టారు. ఆరోగ్య శ్రీ కనుమరుగు చేశారు. 108, 104 సర్వీసులు నిర్వీర్యం చేశారు. కోవిడ్ టైమ్‌లో కూడా అన్ని సదుపాయాలతో మనం కొత్త వాహనాలు ప్రవేశపెడితే.. వాటిని ఇవాళ పడకేయించారు. ఇప్పుడు టీడీపీకి, డాక్టర్ల వింగ్‌కు చెందిన వారికి సర్వీసులు అప్పగించారు. ఇప్పుడు ఆ సర్వీసుల కోసం ఫోన్ చేస్తే, మూడు గంటలైనా రావడం లేదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో పెద్ద కుంభకోణానికి తెరతీశారు. మన ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. పూర్తైన 10 మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోంది. అంతే కాకుండా ఆ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల పాటు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందట. ఒక మెడికల్ కాలేజీలో జీతాలకు ఏటా రూ.60 కోట్లు కావాలి. అలా రెండేళ్లకు రూ.120 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి ఇవ్వడమే కాకుండా, రెండేళ్ల పాటు జీతం కూడా చెల్లిస్తారట. అంటే కాలేజీ ప్రభుత్వానిది. అలాగే ప్రభుత్వ స్టాఫ్. ఇంకా నిర్వహణ ఖర్చు ప్రభుత్వానిది. కానీ, లాభాలు మాత్రం ప్రైవేటువారికి వెళ్తాయి. ఇలాంటి స్కామ్‌కు పాల్పడిన వారిని, మేము రాగానే రెండు నెలల్లోనే చర్య తీసుకుంటామనగానే.. ఆ కాలేజీలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. చివరకు ఎరువులు కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. అత్యంత కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నాశనం కాగా, తాజాగా నాలుగో వ్యవస్థ శాంతి భద్రతలను కూడా నాశనం చేశారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేకుండా పోయింది. ఎక్కడా పోలీసింగ్ వ్యవస్థ కనిపించడం లేదు. ఇంకా మొత్తం ప్రైవేటీకరణ.. అదే అనుకుంటే చివరకు సీఎం పదవిని కూడా ప్రైవేటుకు ఇవ్వొచ్చు కదా?. అన్నింటా విఫలమైన ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతు నొక్కుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులతో వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రజలకు తోడుగా నిలబడుతోంది. విద్యార్థులు, యువత, రైతులు, అక్క చె÷-లలెమ్మలు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా, వారందరి తరపున జెండా పట్టుకుని నిలబడుతున్నాం. గట్టిగా పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగాలి. ఆ దిశలో మీరంతా కలిసికట్టుగా పని చేయాలి' అని అన్నారు.

# కార్యకర్త ఇంటికి పవన్

**(మొదటి పేజీ తరువాయి)**

ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆయన జీవించి ఉండగానే అవయవదానానికి అంగీకరించారు. ఆయన మరణించినప్పటికీ ఆరుగురిలో సజీవంగా ఉంటారని పవన్ చెప్పారు. వారి కుటుంబానికి ప్రభుత్వం సహా తాను బాసటగా ఉంటానని పవన్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు
పవన్‌తో పాటు ఎమ్మెల్యేలు కాగిత కృష్ణ ప్రసాద్, మండలి బుద్ధప్రసాద్, రామకృష్ణ, విక్కుర్తి శ్రీనివాస్.. వసంతరాయలు ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. జులైలో వసంతరాయలు రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. కుటుంబసభ్యులు వసంతరాయలు అవయవాలను దానం చేసి ఐదుగురికి కొత్త జీవితం ఇచ్చారు. అంత బాధలోనూ కుటుంబ సభ్యులు మంచి నిర్ణయం తీసుకున్నందుకు నా ధన్యవాదాలు. నేను స్వయంగా వారితో మాట్లాడి ధైర్యం చెప్పేందుకు వచ్చాను. వారి కుటుంబానికి ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అండగా నిలబడ్డారు. ప్రభుత్వ పరంగా కూడా వారికి చేయూతను ఇవ్వాలని కలెక్టర్‌ను కోరాను. వసంతరాయలు బిడ్డకు వినికిడి లోపం ఉన్నందున ఆపరేషన్ ఉచితంగా చేయించేలా చర్యలు తీసుకుంటాం. టీటీడీ ద్వారా ఆస్పత్రిలో చికిత్సకు ఏర్పాట్లు చేస్తాం. నా రాక సందర్భంగా స్వాగతం పలికిన కూటమి నేతలందరికీ ధన్యవాదాలు' అని అన్నారు.

# ఏపీకి రావాలంటూ ఫిన్‌టెక్, ఏఐ, గ్రీన్ ఎనర్జీ సంస్థలకు ఆహ్వానం...

**(మొదటి పేజీ తరువాయి)**

ఆయన ఫిన్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలకు చెందిన ప్రపంచ ప్రఖ్యాత సంస్థల అధినేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరిస్తూ, స్పష్టమైన ప్రతిపాదనలతో వారిని ఏపీకి ఆహ్వానించారు.
ప్రముఖ స్టాక్ బ్రోకింగ్ సంస్థ 'జెరోధా' ఫౌండర్ నిఖిల్ కామత్‌తో మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నాన్ని ఫిన్‌టెక్ హబ్‌గా తీర్చిదిద్దే ప్రణాళికలో భాగంగా అక్కడ ఒక టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ప్లాట్‌ఫామ్ ఇంజనీరింగ్, బ్యాకెండ్ సిస్టమ్స్, ట్రేడింగ్ అల్గోరిథంలు, డేటా అనలిటిక్స్‌పై ఈ కేంద్రం దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్రంలో స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను బలోపేతం చేసేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో భాగస్వామ్యం కావాలని, యువ పారిశ్రామికవేత్తలకు లీడ్ మెంటర్‌గా వ్యవహరించాలని ఆహ్వానించారు. అంతేకాకుండా, పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించేందుకు దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. లోకేశ్ ప్రతిపాదనలపై స్పందించిన నిఖిల్ కామత్, వాటిని తప్పకుండా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ప్రసిద్ధి చెందిన జపాన్ సంస్థ 'జెరా' (జీజు=ూ) గ్లోబల్ సీఈవో, ఛైర్మన్ యుకియో కానితో లోకేశ్ భేటీ అయ్యారు. ఏపీలోని మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని, సమీప ప్రాంతాల్లో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని కోరారు. ఇక్కడ తయారైన లో-కార్బన్ అమ్మోనియాను జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేసే అవకాశాలను ఆయన వివరించారు. పారిశ్రామిక అవసరాల కోసం రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని, అలాగే రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో ఉద్గారాలను తగ్గించేందుకు ఏపీ జెన్‌కో, ఎన్టీపీసీలతో కలిసి పైలట్ ప్రాజెక్టులు చేపట్టాలని సూచించారు. దీనిపై యుకియో కాని సానుకూలంగా స్పందిస్తూ, భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్‌లను అభివృద్ధి చేయడంపై తాము దృష్టి సారించామని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని తెలిపారు.

# ఫాలోఅప్ చేస్తాం

ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్‌లో ప్రారంభించనుంది. దావోస్‌లో జరుగుతున్న డబ్ల్యూఈఎఫ్ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డితో లోరియల్ సీఈవో నికోలస్ హియెరోనిమస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులతో బ్యూటీ-టెక్ జీసీసీని ఏర్పాటు చేసే నిర్ణయాన్ని ఆయన వెల్లడించారు. ఈ ఏర్పాటుతో లోరియల్‌కు గ్లోబల్ ఇన్నోవేషన్, టెక్నాలజీ, డేటా, సప్లై చైన్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా మారనుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో రూపొందించే సాంకేతిక పరిష్కారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న లోరియల్ యూనిట్లకు అందిస్తామని హియెరోనిమస్
ఈ సందర్భంగా తెలిపారు. దీంతో గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కార్యకలాపాలకు హైదరాబాద్ ప్రాముఖ్యత మరింత పెరుగనుంది. నవంబర్‌లో జీసీసీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రితోపాటు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును లోరియల్ సంస్థ ఆహ్వానించింది.
హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రదేశమని శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా చెప్పారు. మెడ్‌టెక్, హెల్త్‌టెక్ మాత్రమే కాకుండా బ్యూటీ-టెక్ వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే మారియెట్, వ్యాన్ గార్డ్, నెట్ ఫ్లిక్స్, మెక్ డోనాల్డ్స్, హినెకెన్, జాగర్, కోస్ట్కో వంటి గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీలను ఏర్పాటు చేశాయన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ గురించి ప్రతినిధి బృందం ఈ సందర్భంగా డబ్ల్యూఈఎఫ్ ప్రతినిధులకు వివరించింది. జీసీసీతోపాటు మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు రాష్ట్రంలోగల అవకాశాలను పరిశీలించాలని లోరియల్ సంస్థ విభాగాధిపతులను వారు ఆహ్వానించారు. తెలంగాణలో ఉన్న మౌలిక వసతులు, పరిశ్రమల ఎకోసిస్టమ్‌ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో తయారీ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్టు హియెరోనిమస్ ఈ సందర్భంగా హామీనిచ్చారు.

బ్లైజ్ కంపెనీ ఒప్పందం

మరోవైపు కాలిఫోర్నియాకు చెందిన బ్లైజ్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. ఈ సంస్థ వ్యవస్థాపక సీఈవో దినాకర్ మునగాలా సీఎంతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. డేటా సెంటర్ అర్టిఫిషియల్ కంప్యూటింగ్‌కు ఈ సంస్థ తక్కువ శక్తిని వినియోగించే హార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయనుంది. బ్లైజ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్‌మెంట్ ఇంజినీరింగ్ సెంటర్‌ను నిర్వహిస్తోంది. తన ఆర్ అండ్ డీ సెంటర్‌ను విస్తరించేందుకు వీలుగా పెట్టుబడులు, ప్రణాళికలపై ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులు సీఎంతో చర్చించారు. హెల్త్‌కేర్ డయాగస్టిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆటోమేషన్, ఎనర్జీ ఎఫిషియెన్సీ వంటి రంగాల్లో ఏఐ ద్వారా పరిష్కారాలను కనుగొనటం, వాటిని పైలట్ ప్రాజెక్టులుగా అమలు చేసేందుకు ఉండే అవకాశాలపై వారు సమాలోచనలు చేశారు.
అనంతరం సీఎం మాట్లాడుతూడ తెలంగాణను ఏఐ డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దటమనేది వచ్చే రెండు దశాబ్దాల్లో మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వృద్ధి లక్ష్యానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్లు, క్వాంటం కంప్యూటింగ్, హార్డ్‌వేర్, ఆటోమేషన్ రంగాల్లో తెలంగాణ వేగంగా ముందుకు సాగుతోందని అన్నారు. దేశంలోనే టెక్నాలజీ హబ్‌గా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. బ్లైజ్ సంస్థకు సంబంధించిన ఆర్ అండ్ డీ యూనిట్ విస్తరణకు ప్రభుత్వం తగిన మద్దతునిస్తుందని హామీనిచ్చారు. హైదరాబాద్‌లో ఇటీవల నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని వివరించారు. రూ.5.75 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తమ ప్రభుత్వం ఆకర్షించిందని చెప్పారు. 'ప్రతీ యేడాది మేము ఎంవోయూలపై సంతకాలు చేయడానికి దావోస్‌కు వస్తాం.. కానీ ఈసారి గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావటంతో, తెలంగాణ రైజింగ్ విజన్, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పాలసీలను ప్రపంచానికి చూపించడానికి వచ్చాం" అని తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లకు ప్రధాన కేంద్రంగా మారిందని వివరించారు.
మూసీ నది పునరుజ్జీవనంతోపాటు రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయటం ద్వారా నైట్ టైమ్ ఎకానమీపై దృష్టి సారిస్తామని చెప్పారు. తద్వారా దేశంలోనే 24 గంటలు పనిచేసే తొలి నగరంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని ప్రకటించారు. ఇందులో 50 శాతం కంటే ఎక్కువ గ్రీన్ కవర్ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలను ప్రదర్శించారు. అదే వేదికపై తెలంగాణ ఇన్నోవేషన్ హబ్ తెలంగాణ నెక్స్ట్-జెన్ లైఫ్ సైన్సెస్ పాలసీలను ఆవిష్కరించారు. సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిడ హైదరాబాద్‌లో మెట్రో రైలు విస్తరణ, చెరువులు, కుంటల పునరుజ్జీవనం వంటి గేమ్-చేంజర్ ప్రాజెక్టులను వివరించారు. కొత్తగా ప్రతిపాదించిన కోర్, ప్యూర్, రేర్ అర్థిక వృద్ధి జోన్ల ప్రణాళికలను ప్రస్తావించారు. తెలంగాణకు అపారమైన పెట్టుబడి అవకాశాలు ఉన్నాయని, సాంకేతికత, అనుభవం, నైపుణ్యాలపరంగా గ్లోబల్ కంపెనీల సహకారం స్వీకరిస్తామని వారు తెలిపారు.

## మద్యం కేసులో ముగ్గురు నిందితులకు సుప్రీం కోర్టులో నిరాశ

**(మొదటి పేజీ తరువాయి)**

నాలుగు వారాల గడువు ఇస్తూ ట్రయల్ కోర్టును ఆశ్రయించాలని సూచించింది. డిఫాల్ట్ బెయిల్ ఇచ్చిన సందర్భంగా విధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా జరిగాయని కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా 'జే బ్రాండ్' పేరుతో ప్రజలను నిలువుదోపిడి చేశారని తీవ్ర విమర్శలు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం ఈ వ్యవహారంపై లోతైన విచారణకు ఆదేశించింది. దీంతో అప్పటి మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు కాగా, పలువురిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఇప్పటికే కొందరు నిందితులకు బెయిల్ లభించగా, మరికొందరు ఇంకా జైలులోనే ఉన్నారు. ఇంకొందరు నిందితులుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు.

## అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేలకునో వర్క్..నో పే !

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రశ్నిస్తున్నారని అయ్యన్న తెలిపారు. ఇలాంటి అనైతిక ప్రవర్తనను ఎలా సమర్థించగలుగుతామని ప్రశ్నించారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నోలో నిర్వహించిన వివిధ రాష్ట్రాల శాసనసభాపతుల సదస్సులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రజల పట్ల శాసనవ్యవస్థ జవాబుదారీతనం అనే అంశంపై అయ్యన్న మాట్లాడారు. కొందరు ఎమ్మెల్యేలు ఒక్క చర్చలోనూ పాల్గొనలేదు. సభకు రాకుండా జీతాలు తీసుకుంటున్నారు. అలాంటి వారిని చూస్తుంటే వేదన కలుగుతోంది. అనైతిక ప్రవర్తనతో ప్రజల దృష్టిలో చులకన కాకుండా ఉంటారా? ఇలాంటి సభ్యుల వ్యవహారశైలిని నిషేధించే నిబంధనలేవీ లేవు. చట్టసవరణ చేసి సభకు రాని సభ్యులకు 'నో వర్క్-నో పే' నిబంధన అమలు చేయాలి. అలాంటి వారిని రీకాల్ చేసేలా ప్రజలకు హక్కు కల్పించాలని అయ్యన్నపాత్రుడు సూచించారు. 2024 ఎన్నికల తర్వాత అసెంబ్లీకి ఒక్కరోజు కూడా రానివారు ఉన్నారని.. కనీసం సభలో జరిగే ప్రశ్నోత్తరాలు, చర్చల్లోనూ పాల్గొనడం లేదని ఏపీ స్పీకర్ పేర్కొన్నారు. దీనివల్ల తమను ఎన్నుకున్న ప్రజలకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఇలా సభకు హాజరు కాకపోవడం వలన ప్రజల దృష్టిలో సభ్యులు చులకనవుతున్నారని చెప్పుకొచ్చారు. సభకు హాజరు కాకుండానే వారు వేతనాలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమస్య పరిష్కారంగా.. 'నో వర్క్.. నోపే' విధానానికి అనుగుణంగా చట్టం చేయాలని.. అఖిల భారత సభాపతుల సదస్సులో తీర్మానం చేయాలని కోరారు. సభకు రానివారిని రీకాల్ చేసే హక్కు ప్రజలకు కల్పించేలా చట్టం చేయాలని ఏపీ స్పీకర్ ప్రతిపాదించారు.

## ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

**(మొదటి పేజీ తరువాయి)**

స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు.
ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షింతంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు. ఏదిఏమైనా అమెరికా మాత్రం గ్రీన్‌లాండ్‌ను వదులుకోదు. ఇక నాటోకు మేము చాలా నిధులు ఇస్తున్నాం. కానీ, బదులుగా మెరికాకు ఏమాత్రం లబ్ది చేకూరడం లేదు. యూరప్ సరైన మార్గంలో వెళ్లడం లేదు. కానీ, యూరప్ సంరక్షణకు అమెరికా ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుంది. అయితే.. వామపక్ష విధానాల కారణంగా యూరప్ శక్తిసామర్థ్యాలు దారుణంగా తగ్గిపోయాయి. గ్రీన్ ఎనర్జీ, భారీగా వలసలు.. ఆ ప్రాంతాన్ని ఘోరంగా దెబ్బతీశాయి' అని ట్రంప్ వెల్లడించారు.

## యువ సంపన్నుల జాబితాలో భారత్ టాప్

**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**

ప్రపంచవ్యాప్తంగా యువ పారిశ్రామికవేత్తల విషయంలో భారత్ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. 40 ఏళ్లలోపు వయసున్న సెంటీమిలియనీర్ల (వంద మిలియన్ డాలర్ల కంటే ఎక్కువ సంపద) జాబితాలో చైనా, యూకే వంటి దేశాలను భారత్ అధిగమించింది. అవెండస్ వెల్త్ మేనేజ్‌మెంట్, హురున్ ఇండియా సంయుక్తంగా బుధవారం విడుదల చేసిన నివేదికలో ఈ విషయం వెల్లడైంది. ఈ జాబితాలో మొత్తం 505 మంది యువ వ్యాపారవేత్తలు ఉండగా, వారిలో 201 మంది భారతీయులే కావడం విశేషం. ఈ నివేదిక ప్రకారం, భారత్ నుంచి 201 మంది, చైనా నుంచి 194 మంది, యూకే నుంచి 110 మంది యువ వ్యాపారవేత్తలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. దేశంలో అత్యధికంగా బెంగళూరు నుంచి 48 మంది పారిశ్రామికవేత్తలు ఈ జాబితాలో ఉండటంతో, ఆ నగరం 'ఇండియాస్ యూ40 క్యాపిటల్'గా తన స్థానాన్ని పదిలం చేసుకుంది. 36 నుంచి 40 ఏళ్ల వయసు ఉండి, తొలితరం పారిశ్రామికవేత్తలకు కనీసం 100 మిలియన్ డాలర్లు, వారసత్వ వ్యాపారవేత్తలకు 200 మిలియన్ డాలర్ల వ్యాపార విలువ ఉన్న వారిని ఈ జాబితా కోసం పరిగణనలోకి తీసుకున్నారు. భారత్‌లో పెరుగుతున్న వ్యవస్థాపక స్ఫూర్తికి అద్దం పట్టేలా, జాబితాలోని భారతీయ పారిశ్రామికవేత్తలలో 83 శాతం మంది తొలితరం వారేనని నివేదిక పేర్కొంది. వీరిలో సాఫ్ట్‌వేర్ ఉత్పత్తులు, సేవల రంగం నుంచి అత్యధికంగా 40 మంది ఉండగా, ఆ తర్వాత హెల్త్‌కేర్ (18), రవాణా (16), ఆర్థిక సేవల (15) రంగాల వారు ఉన్నారు. ఈ యువ పారిశ్రామికవేత్తల సంస్థల మొత్తం విలువ 357 బిలియన్ డాలర్లు కాగా, ఇవి 4.43 లక్షల మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నాయి. 'ఈ తరం పారిశ్రామికవేత్తలు ఇప్పటికే దేశ జీడీపీ, ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నారు' అని అవెండస్ వెల్త్ మేనేజ్‌మెంట్ ఎండీ అండ్ సీఈవో అపూర్వ సాహిజ్వానీ తెలిపారు. విద్యాసంస్థల పరంగా చూస్తే, ఐఐటీ ఖరగ్‌పూర్ నుంచి 15 మంది పూర్వ విద్యార్థులు ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. మహిళా ప్రాతినిధ్యంలో మాత్రం చైనా (29) ముందుండగా, భారత్ నుంచి 15 మంది మహిళలు ఉన్నారు.

# ఏపీలో క్లీన్ - టెక్ పెట్టుబడులకు నూతన అవకాశాలు

**(మొదటి పేజీ తరువాయి)**

సంయుక్త కార్యక్రమాల రూపకల్పనపై చర్చించామని వివరించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇజ్రాయెల్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రతిపాదన సహా ఏపీని మెడ్ - టెక్, ఏరో - డిఫెన్స్ హబ్‌గా అభివృద్ధి చేసే లక్ష్యం దిశగా అడుగులు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక తయారీకి ఇజ్రాయెల్ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రణాళికలపై సైతం ఈ సందర్భంగా కూలంకషంగా చర్చించామని చంద్రబాబు తెలిపారు. మరోవైపు సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన రేపటితో అంటే.. గురువారంతో ముగియనుంది. జనవరి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు జ్యూరిక్ ఎయిర్ పోర్ట్ నుంచి సీఎం చంద్రబాబు బృందం భారత్‌కు బయలుదేరనుంది. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. ఐదు రోజుల పాటు జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబుతో పాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారుల ప్రతినిధి బృందం ఆదివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి దావోస్ బయలుదేరి వెళ్లింది. ఈ బృందానికి యూరప్‌లో ఎన్నార్టీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో సమావేశమయ్యారు. అలాగే స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ సైతం సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆయనతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. అందుకు సంబంధించిన అంశాలను సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. అలాగే దావోస్‌లో వివిధ దేశాల మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు వరుస భేటీలతో బిజీ బిజీగా ఉంటున్నారు. మంగళవారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆయనతో పలు కీలక అంశాలను చర్చించినట్లు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వివరించిన విషయం విదితమే.

# రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల దుస్థితిపై ఆందోళన

**పాలకుల ప్రకటనలకు క్షేత్రస్థాయి వాస్తవాలకు పొంతన లేదు　రాయలసీమకు నీరు మాటల్లోనే.. పాలకుల మోసాన్ని బట్టబయలు చేస్తున్న క్షేత్రస్థాయి వాస్తవాలు.**

**రాయలసీమ ప్రజల ఉద్యమానికి సంపూర్ణ మద్దతుడు --- రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ**





**నంద్యాల జనవరి 21 ( రిపబ్లిక్ న్యూస్):**
రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ఆద్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం అధ్యక్షురాలు ఝాన్సీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రధాన కార్యదర్శి సురేష్, సమితి బృందంతో కలిసి మంగళవారం నాడు వెలుగోడు రిజర్వాయర్, మద్రాసు కాలువ, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్, ఎస్సార్బీసీ కాలువల పరిస్థితిని క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి , ఝాన్సీ కి ఆయా ప్రాజెక్టులు, కాలువల గురించి క్షేత్రస్థాయిలో రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు గురించి సంపూర్ణంగా వివరించారు.
ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ..
పాలకులు చేస్తున్న ప్రకటనలకు క్షేత్రస్థాయిలోని వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన లేదని, తమ పరిశీలనలో బయటపడిన దుస్థితి తీవ్ర ఆందోళన కలిగించిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
40 సంవత్సరాల క్రితం ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా కర్నూలు, కడప జిల్లాల్లో సుమారు 2.75 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం.. అలాగే మద్రాసు నగరానికి తాగునీరు సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, నేటికీ ఈ ప్రాజెక్టు పరిస్థితి అత్యంత బాధాకరంగా ఉందన్నారు.
శ్రీశైలం రిజర్వాయర్‌లో వరద ఉండే సుమారు 30 రోజుల వ్యవధిలో వెలుగోడు రిజర్వాయర్ నుండి బ్రహ్మసాగర్‌కు నీటిని తరలించేందుకు అవసరమైన కాలువ సామర్థ్యం లేకపోవడం, అలాగే తెలుగుగంగ ఆయకట్టుకు పంటకాలంలో అవసరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం వల్ల ప్రస్తుతం 20 వేల ఎకరాలకు కూడా నీరు అందని దుస్థితి నెలకొందని ఆమె తెలిపారు.
అదేవిధంగా అంజయ్య చేపట్టిన ఎస్సార్బీసీ కాలువ ద్వారా బనకచర్ల నుండి గోరుకల్లు రిజర్వాయర్‌కు నీటిని తరలించి, అక్కడి నుండి గాలేరునగరి, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ ప్రాంతాలకు నీరు అందించాల్సి ఉండగా, కాలువను 22,000 క్యూసెక్కుల సామర్థ్యంతో వెడల్పు చేసినప్పటికీ, అనేక ప్రాంతాల్లో ఉన్న అడ్డంకుల కారణంగా 8,000 క్యూసెక్కుల నీరు కూడా పూర్తిగా తరలించలేని పరిస్థితి నెలకొందని తీవ్రంగా విమర్శించారు. ఈ కాలువ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకునేందుకు కేవలం 19 చోట్ల కేసీ కెనాల్‌ను ఎస్సార్బీసీ కాలువపై దాటించే ఆక్వడక్టుల నిర్మాణం చేపట్టాల్సి ఉండగా, వాటిని పాలకులు నిర్లక్ష్యం చేయడం వల్ల ఈ ప్రాజెక్టు ద్వారా అందవలసిన ఆయకట్టుకు నీరు అందకపోవడమే కాకుండా, 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కేసీ కెనాల్ రైతాంగం కూడా తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి నెలకొందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.
అలాగే బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ కాంప్లెక్స్ నుండి 30 రోజుల్లో రాయలసీమకు 120 టీఎంసీల నీటిని తరలించాల్సిన నిర్మాణాలు పూర్తయినప్పటికీ, అక్కడి నుండి రాయలసీమకు నీటిని తరలించేందుకు అవసరమైన తదుపరి పనులను పాలకులు చేపట్టకపోవడంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ దిశగా పనులు చేపట్టకపోగా, బనకచర్ల కాంప్లెక్స్ వద్ద నిర్మించిన రెగ్యులేటర్ల ద్వారా రాయలసీమకు రావలసిన నీటిని అడ్డగించి, కుందూ నది, నిప్పులవాగు వైపుకు మళ్లించడంలో పాలకుల అసలు లక్ష్యం ఏమిటో ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు.
పాలకులు రాయలసీమ అభివృద్ధి కోసం అన్నీ కార్యక్రమాలు తామే చేస్తున్నామని ప్రకటనల పరంపర ఒకవైపు కొనసాగిస్తున్నప్పటికీ, వాస్తవంగా మాత్రం రాయలసీమను నిర్లక్ష్యం చేస్తూ కాలం గడుపుతున్న తీరును ఆమె తీవ్రంగా ఎండగట్టారు. 20 కోట్ల రూపాయల కేటాయించి శ్రీశైలం రిజర్వాయర్ నుండి 30 రోజులలో నీటిని తీసుకొని గోరకల్లు, ఆవుకు, గండికోట, మైలవరం, పైడిపాలెం, చిత్రావతి బ్యాలెన్స్ రిజర్వాయర్ లను నింపడానికి కీలకమైన ఎస్ ఆర్ బి సి కాలువలోని అడ్డంకులు తొలగించడానికి 20 కోట్ల రైపాయలను తక్షణమే కేటాయించి ఆ దిశగా కార్యాచరణ చేపట్టాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా మాటలు, హామీలతో ప్రజలను మభ్యపెట్టడం మానేసి, అత్యంత వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో ఉన్న సహజ వనరులను సమర్థంగా వినియోగించుకునే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పట్ల ప్రభుత్వ విధానాలు ఇలాగే నిర్లక్ష్య ధోరణి కొనసాగితే రాయలసీమ ప్రజలు నిర్వహించే ఉద్యమానికి తమ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా శ్రీమతి ఝాన్సీ ప్రకటించారు.
ప్రాజెక్టుల సందర్శనలో సమితి కార్యవర్గ సభ్యులు, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు గంగ ఆయకట్టు రైతులు, కరిమెద్దల ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కే సి కెనాల్ ఆయకట్టు రైతులు, మహనంది రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ ఆర్ బి సి కాలువ బాధితులు, నందిరైతు సమాఖ్య అధ్యక్షులు బెక్కం రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ఇద్దరి ని అరెస్ట్ చేసిన సీఐ విక్రమ్ సింహ

**సానిటరీ షాప్‌లో గుమస్తా ఆటో డ్రైవర్ కలిసి రూ.7 లక్షల విలువైన వస్తువుల మాయం**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 21)**కర్నూలు నగరంలోని కోడుమూరు రోడ్‌లో ఉన్న మహేక్ ఎంటర్‌ప్రైజెస్ సానిటరీ షాప్‌లో నమ్మకద్రోహం, దొంగతనం ఘటన వెలుగులోకి వచ్చింది. షాప్ యజమాని సల్మాన్ బాషా తన వద్ద గుమస్తాగా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్‌పై పూర్తి నమ్మకం ఉంచి షాప్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేసిన ప్రవీణ్ కుమార్, తన స్నేహితుడు పవన్ కళ్యాణ్ (ఆటో డ్రైవర్)తో కలిసి గత ఐదు నెలలుగా యజమాని లేని సమయంలో షాప్‌లోని కమోడ్స్, వాష్ బేసిన్లు, హ్యాండ్ వాష్ బేసిన్లు, కిచెన్ ఐటమ్స్ తదితర సానిటరీ వస్తువులను దొంగతనం చేశారు. యజమానే పంపినట్టు బయటివారిని నమ్మిస్తూ సుమారు రూ.7 లక్షల విలువైన వస్తువులను అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై యజమాని సల్మాన్ బాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నాల్గవ పట్టణ పోలీసులు, ఇద్దరూ నేరానికి పాల్పడినట్లు నిర్ధారించి వారిని అరెస్ట్ చేశారు. దొంగతనంగా అమ్ముకున్న వస్తువులన్నింటిని రికవరీ చేసి యజమానికి అప్పగించారు. అనంతరం నిందితులను రిమాండ్‌కు పంపినట్లు సీఐ విక్రమసింహ తెలిపారు. ఈ దర్యాప్తు కార్యక్రమంలో ఎస్సైలు చంద్రశేఖర్, శరత్ కుమార్ రెడ్డి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అరచేతిలోనే నగరపాలక సేవలు
## 'పురమిత్ర' యాప్‌ను వినియోగించాలి

**119 రకాల సేవలు అందుబాటులో ఉన్నాయి**

**; ఫిర్యాదులకు వెంటనే పరిష్కారం కమిషనర్ పి. విశ్వనాథ్**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 21)**
కర్నూలు నగర పౌరులు ఇకపై నగరపాలక సేవలను కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అరచేతిలోనే పొందవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం రూపొందించిన 'పురమిత్ర' యాప్ ద్వారా స్థానిక సమస్యలకు సులువుగా పరిష్కారం లభిస్తుందని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, ఇంటింటా చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు వంటి మొత్తం 119 రకాల సేవలు 'పురమిత్ర' యాప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ యాప్‌ను ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్‌లో "పురమిత్ర " అని టైప్ చేసి డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు. ఫిర్యాదులను టైప్ రూపంలో గానీ, వాయిస్ రూపంలో గానీ పంపే సౌకర్యం ఉందని, సమస్యకు సంబంధించిన ఫోటోను జతచేస్తే ఏఐ సాంకేతికత ద్వారా సంబంధిత ప్రాంత అధికారికి ఆటోమేటిక్‌గా చేరుతుందని వివరించారు. ఫిర్యాదులు అందిన వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి పరిష్కార చర్యలు చేపడతారని తెలిపారు. నగర పరిశుభ్రత, తాగునీరు, లైటింగ్, డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై గుంతలు వంటి అంశాలపై పౌరులందరూ 'పురమిత్ర' యాప్‌ను వినియోగించి నగరపాలక సేవలను సులువుగా పొందాలని కమిషనర్ పి. విశ్వనాథ్ పిలుపునిచ్చారు

## బంగారుపేట కాలనీలో నాటు సారాపై ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడులు

**90 లీటర్ల నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊట ధ్వంసం ప్రత్యామ్నాయ ఉపాధిపై సారా తయారీ దారుల ఆశ**



**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 21)**
కర్నూలు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బంగారుపేట కాలనీలో నాటు సారా నిర్మూలన లక్ష్యంగా జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి యం. సుధీర్ బాబు అధ్యక్షతన అధికారులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించారు. నాటు సారా పునరుత్పాదనను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చేపట్టిన ఈ దాడుల్లో సుమారు 90 లీటర్ల నాటు సారా తయారీకి ఉపయోగించే బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో మాట్లాడిన జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి యం. సుధీర్ బాబు, నాటు సారా వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక దుష్పరిణామాలను వివరించారు స్పందించిన బంగారుపేట వాసులు, ఇప్పటికే నాటు సారా తయారీ చాలా వరకు తగ్గుముఖం పట్టిందని, ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు కల్పిస్తే నాటు సారాకు పూర్తిగా దూరంగా ఉండగలమని అధికారులకు తెలియజేశారు. మిగిలిన కొద్ది మందికీ స్వయం ఉపాధి కల్పన కార్యక్రమాల్లో అవకాశం కల్పిస్తే, నాటు సారా మళ్లీ పునరావృతం కాకుండా గ్రామమంతా ఎవరి పనిలో వారు నిమగ్నమవుతారని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.
ఈ దాడుల్లో ఎన్ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ రాజశేఖర్ గౌడ్, ఈఎస్టీఎఫ్ ఏఈఎస్ రామకృష్ణారెడ్డి, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ (విజయవాడ స్క్వాడ్) శ్రీహరి రెడ్డి, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, కర్నూలు చంద్రహాస్, ఈఎస్టీఎఫ్ సీఐ రాజేంద్ర ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## యాంటీ ఈవ్ టీజింగ్‌పై కర్నూలు పోలీసుల కఠిన చర్యలు

**ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో పాఠశాలలు, కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌ల తనిఖీ**







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 21)**
కర్నూలు జిల్లాలో ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు చెక్ పెట్టేందుకు కర్నూలు పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల పరిసర ప్రాంతాల్లో యాంటీ ఈవ్ టీజింగ్ బీట్‌లను విస్తృతంగా తనిఖీ చేస్తున్నారు. విద్యార్థినులు, విద్యార్థులు భయభ్రాంతులకు గురికాకుండా సురక్షిత వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈవ్ టీజింగ్ లేదా ఆకతాయి పనుల వల్ల ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, లేదా డయల్ 112 / డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల్లో ఉన్న పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థల వద్ద ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై నిఘా పెంచినట్లు తెలిపారు. యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణతో పాటు కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, యువతకు అవగాహన కల్పిస్తున్నారని వెల్లడించారు.
ఈ చర్యలతో జిల్లాలో మహిళలు, విద్యార్థినులకు భద్రత మరింత బలోపేతం అవుతుందని పోలీసులు అభిప్రాయపడ్డారు.

## లబ్ధిదారుకు డ్రాఫ్ట్ పట్టా అందజేసిన కలెక్టర్ శ్యాం ప్రసాద్

**రీసర్వే ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలి -పరిగి మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**



**శ్రీ సత్య సాయి వ్యవసాయం, జనవరి 21,(రిపబ్లిక్ న్యూస్):**
శ్రీ సత్యసాయి జిల్లాలోని పెనుగొండ డివిజన్ పరిగి మండలంలో కొనసాగుతున్న డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాల పరిశీలన ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వే పూర్తయి నూతన పట్టాదారు పాస్ పుస్తకం జారీ చేయవలసి ఉన్న గ్రామానికి చెందిన సి.హుస్సేన్ భీ అనే మహిళకు జిల్లా కలెక్టర్ గారే స్వయంగా... ఆధార్ ఫేస్ ఆతేంటికేషన్ ద్వారా ఈకేవైసీ పూర్తి చేసి డ్రాఫ్ట్ పట్టా ప్రతిని లబ్ధిదారుకు అందజేశారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రీసర్వే పూర్తయిన గ్రామాలలో పట్టాదారు పాస్ పుస్తకాలలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా అత్యంత జాగ్రత్తగా ధృవీకరణ జరగాలని స్పష్టం చేశారు. పట్టాదారుల పేరు, కులం, లింగం, ఆధార్ నంబర్, చిరునామా వంటి వ్యక్తిగత వివరాలతో పాటు భూమి విస్తీర్ణాన్ని పూర్తిగా పరిశీలించి ధృవీకరించాలని అధికారులు మరియు లబ్ధిదారులకు సూచించారు. డ్రాఫ్ట్ పట్టాదారులో ఏవైనా లోపాలు ఉంటే తక్షణమే సరిదిద్దుకునే అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని తెలియజేశారు.
అనంతరం సిరికోలం రెవిన్యూ గ్రామంలో జరుగుతున్న రీసర్వే గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రీసర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, లోప రహితంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ ఎల్పీఎంల కారణంగా సంక్షేమ పథకాల లబ్ధి కోల్పోయే పరిస్థితులు తలెత్తవచ్చని, వాటిని వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.
అనంతరం పరిగిలోని కేజీబీవీ పాఠశాల, కోడిగినహళ్లిలోని అంధుల పాఠశాలలను సందర్శించిన కలెక్టర్, విద్యార్థులకు అందజేస్తున్న ఆహార పదార్థాల నిల్వలను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం తప్పనిసరిగా అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌లో మెరుగైన శిక్షణ అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా సుల్తానా, ఎంపీడీవో రెడ్డప్ప, రీసర్వే మండల, గ్రామ సర్వేయర్లు, వీఆర్వోలు, కేజీబీవీ మరియు అంధుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తాం

## నూతన జిల్లా సంయుక్త కలెక్టర్ సి.విష్ణు చరణ్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 21,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా కూడా బాధ్యతలను స్వీకరించారు. బుధవారం జిల్లా సంయుక్త కలెక్టర్ ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్, ఇంఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ నుంచి నూతన సంయుక్త కలెక్టర్ గా, ఇంచార్జి జిల్లా కలెక్టర్ గా సి.విష్ణు చరణ్ బాధ్యతలు స్వీకరించారు.





**ఐటిడిఏ పార్వతీపురం ప్రాజెక్ట్ అధికారిగా పని చేశా**

ఈ సందర్భంగా మీడియాతో నూతన జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ తాను 2019 బ్యాచ్ ఐఏఎస్ ఆఫీసర్ అని, తాజాగా జరిగిన బదిలీలలో భాగంగా అనంతపురం జిల్లాకి జాయింట్ కలెక్టర్గా నియమించడం జరిగిందన్నారు. దీనికంటే ముందు తాను చిత్తూరు జిల్లాలో అసిస్టెంట్ కలెక్టర్ గా పనిచేశానని, తరువాత పశ్చిమ గోదావరి జిల్లాలో నర్సాపురం సబ్ డివిజన్కి సబ్ కలెక్టర్గా, ఐటిడిఏ పార్వతీపురం ప్రాజెక్ట్ అధికారిగా పని చేశానన్నారు. అనంతరం నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్గా పని చేశానని, తదనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ డిప్యూటీ సెక్రటరీ కూడా పని చేశానని తెలిపారు. బుధవారం అనంతపురం జిల్లాకి జాయింట్ కలెక్టర్గా బాధ్యతలు తీసుకున్నానన్నారు.

**ప్రతి ఒక్కరికీ డ్యూటీ చార్ట్ ఉంటుంది**

ప్రతి మూడు నెలలకి ఒకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి, కలెక్టర్స్ కాన్ఫరెన్స్ పెడుతున్నారని, ప్రతి జిల్లా అభివృద్ధికి కావలసిన అంశాలపై, ఉన్నాయనీ, పురోగతిపై వివరించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జీడిపి పెంచడం అన్నది ప్రతి జిల్లాకి సీయం చాలా ప్రత్యేకంగా తీసుకున్న ఒక అంశం అన్నారు. ఏ విధంగా అయితే మన జిల్లాకి జీడిపి పెంచగలమో దాని ప్రకారం అన్ని సెక్టర్స్ లో కూడా.. ప్రైమరీ, సెకండరీ, అన్ని సెక్టర్స్ లో కూడా ఏ విధంగా అయితే మనం పెంచగలమో అవన్నీ కూడా ప్రయత్నిస్తామన్నారు. రెవెన్యూ సమస్యలు అన్నవి ఎప్పుడూ వస్తూనే ఉంటాయని, ఏదైతే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో అవన్నీ కూడా త్వరితగతిన పిజిఆర్ఎస్ లో వచ్చిన గ్రీవెన్స్ కానీ, రెగ్యులర్గా వస్తున్న గ్రీవెన్స్ కానీ ఏవైనా సరే నిబంధనల ప్రకారం అన్ని కూడా పరిష్కారం చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పిజిఆర్ఎస్ లో, రాష్ట్ర స్థాయిలో ఒక 70 నుంచి 80 శాతం గ్రీవెన్స్ అన్నీ కూడా రెవెన్యూ పైన వస్తున్నాయని చెప్పడం జరిగిందని, మన జిల్లాలో పరిస్థితి ఏంటనేది ఒకసారి సమీక్ష చేయాలన్నారు. రెవెన్యూ సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారం చేయగలమో అప్పుడే చాలా వరకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని, దాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి గ్రీవెన్స్ని కూడా చాలా జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరిష్కారం చేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ డ్యూటీ చార్ట్ ఉంటుంది, ప్రతి ఒక్కరు చేయవలసిన పనులు ఉంటాయని, ఎవరి పనులు వాళ్ళు సక్రమంగా చేస్తూ ఉంటే సమస్యలు అన్ని పరిష్కారం అవుతాయన్నారు. ప్రతి ఒక్కరిని మోటివేట్ చేస్తూ, స్ఫూర్తిని ఇస్తూ వాళ్ళకి ఏదైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేస్తామన్నారు.

అంతకుముందు కలెక్టరేట్ కు చేరుకున్న నూతన సంయుక్త కలెక్టర్ సి.విష్ణు చరణ్ గారికి డిఆర్ఓ ఎ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు యోగేశ్వరి దేవి, రియాజుద్దీన్, వసంతలత, ఎండోమెంట్ ఏసీ మల్లికార్జున ప్రసాద్, తదితరులు పూలమొక్కలు అందించి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, ఆర్డీఓ కేశవ నాయుడు, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణరెడ్డి, ఎస్డీసి ఆనంద్, సిపిఓ అశోక్ కుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ గంగాధర్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, తహసీల్దార్లు హరికుమార్, మోహన్ కుమార్, నాగరాజు, ల్యాండ్ రిఫామ్స్ స్పెషల్ తహసీల్దార్ వేణుగోపాల్, కలెక్టరేట్ అధికారులు, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన రోడ్డు నిర్మాణం

**అభివృద్ధిలో మీరు ఇచ్చిన సూచనలు మరువలేనిది**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సిఎండీ జగదీష్ కదర్ వెల్లడి**



**శ్రీ సత్య సాయి పుట్టపర్తి, జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్):** విజయవాడ టు బెంగళూరు జాతీయ రహదారి కారిడార్ నిర్మాణంలో 4 సెక్టార్లలో ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించడానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇచ్చిన సలహాలు సూచనలు ప్రోత్సాహంతో పాటు స్థానికంగా ఇచ్చిన తోడ్పాటు మా సంస్థ ఎన్నటికి మరువలేనిదని ప్రపంచ గిన్నిస్ రికార్డు సాగించిన రోడ్డు నిర్మాణ సంస్థ అయిన రాజ్ పత్ ఇన్ ఫ్రాకాన్ గుత్తేదారు సంస్థ సిఎండి జగదీష్ కదర్ వెల్లడించారు. బెంగళూరు టు విజయవాడ ఎకనామిక్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో 4 సెక్టార్లలో ప్రపంచ రికార్డు సాధించేందుకు అన్ని సహాయ సహకారాలు అందించిన ఏపీ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేకంగా పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆయన ప్రత్యేకంగా లేఖ ద్వారా అభినందనలు తెలియజేశారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ఆశీస్సులతో ఎంతో పవిత్రమైన పుట్టపర్తి ప్రాంతంలో స్థానికంగా ఎలాంటి ఆటంకాలు అడ్డంకులు లేకుండా మేము ఈ 4 సెక్టార్లలో ప్రపంచ రికార్డు సాధించడానికి మా సంస్థ కు ,మా సిబ్బందికి తగిన తోడ్పాటు ఇచ్చినందుకు ఎంతో సంతోషిస్తున్నామన్నారు. ఏపీలోనీ సత్యసాయి జిల్లాలో ఇది సాధించినందుకు దీంతో ఎంతో గర్వపడుతున్నామనీ అందుకు ముఖ్య కారణం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇచ్చిన సహకారానీకి మా సంస్థ ద్వారా మీకు ప్రత్యేక అభినందనలు తెలుపుకుంటున్నానన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సహాయ సహకారాలు అందించగలిగితే ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధితో పాటు మరింత ప్రగతి సాధించేలా మాలాంటి సంస్థలు మరెన్నో రికార్డులు అధిగమించడానికి ఎంతో దూర దృష్టి విజన్ ఉన్న నేత చంద్రబాబునాయుడు ఏపీకి ముఖ్యమంత్రిగా ఉండడం సత్యసాయి బాబా నడయాడిన పుట్టపర్తి ప్రాంతంలో అభివృద్ధిని ఆకాంక్షించే ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సహకారం మరువలేనిదని తెలియజేస్తూ రాజ్ పత్ ఇన్ ఫ్రాకాన్ గుత్తేదారు సంస్థ సిఎండీ జగదీష్ కదర్ స్వయంగా ఈ మేరకు లేఖ ద్వారా ఎమ్మెల్యే పల్లె సింధూరకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.





# నూతన జాయింట్ కలెక్టర్ ను కలసిన యం.యం.డి.ఇమామ్, వివిధ అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లా నూతన సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన విష్ణు చరణ్ ఐఏఎస్ గారితో జిల్లా కలెక్టరేట్ నందు వారి ఛాంబర్ లో డిఆర్ఓ మలోల, ఐ అండ్ పి ఆర్ బాలకొండయ్య, సూర్య, అర్బన్ ఎంఆర్ఓ హరికుమార్, రూరల్ ఎంఆర్ఓ మోహన్ కుమార్, ఆర్డిఓ కేశవ నాయుడు, కాంగ్రెస్ పార్టీ అనంతపురం సిటీ ప్రెసిడెంట్ షేక్ ఇమామ్ వలి మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంయుక్త కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఆయనను కలసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.







# హెల్మెట్ ధరించండి - మీ ప్రాణాలను కాపాడుకోండి

**మీ తలకి రక్షణ అంటే - మీ కుటుంబానికి భద్రత**

**విలువైన జీవితం గల చిన్నపిల్లలకు బైకులు ఇవ్వకండి**

**రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత**

**జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్**



**శ్రీ సత్య సాయి క్రైమ్, జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్):** హెల్మెట్ వాడకం పై రవాణా అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించారు. బుధవారం ధర్మవరం పట్టణంలో మీ జీవితం ఎంతో విలువైనదని హెల్మెట్ ధరించండి ...మీ ప్రాణాలను కాపాడుకోండి అంటూ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. హెల్మెట్ వాడకం పై జిల్లా పోలీస్ శాఖ, జిల్లా రవాణా అధికారులతో కలిసి పట్టణంలో నాలుగు కిలోమీటర్ల మేర బైకు ర్యాలీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని ధర్మవరం పోలీస్ సబ్ డివిజన్ అధికారులు, సిబ్బంది, రవాణా శాఖ అధికారులతో కలిసి హెల్మెట్ ధరించి బైకు ర్యాలీ చేపట్టారు.ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రజలతో సమావేశమైన జిల్లా ఎస్పీ రవాణా శాఖ అధికారి కరుణ సాగర్ రెడ్డి, డీఎస్పీ హేమంత్ కుమార్ తో కలిసి హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు.

**రోడ్డు ప్రమాదాల్లో మృతికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమే**

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జిల్లాలో మొత్తం 555,రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోగా, అందులో 190 ప్రమాదాలు ద్విచక్ర వాహనాలకు సంబంధించినవేనని తెలిపారు.ఈ 190 ద్విచక్ర వాహన ప్రమాదాల్లో 120, మంది ప్రాణాలు కోల్పోయారని, ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం అన్నారు.హెల్మెట్ లేకపోవడమే అనేక ప్రాణ నష్టాలకు కారణం అని చాలా వరకు రోడ్డు ప్రమాదాల్లో మృతికి ప్రధాన కారణం హెల్మెట్ ధరించకపోవడమేనని ఎస్పీ గారు స్పష్టం చేశారు.భవిష్యత్తులో హెల్మెట్ను తప్పనిసరి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని, అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ముందుగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ సూచించారు.వాహనాలు నడుపుతూ మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని,మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు.వేగం కంటే క్షేమమే ముఖ్యమని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.చిన్నపిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు ఆలోచించాలని,జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబాలు వీధిన పడే ప్రమాదం ఉందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామని ఎస్పీ తెలిపారు.హెల్మెట్ ధరించండి మీ కుటుంబానికి భద్రత కల్పించండి అని ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ ఐపీఎస్ ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ ర్యాలీ కార్యక్రమంలో, జిల్లా రవాణా అధికారి కరుణ సాగర్ రెడ్డి, డీఎస్పీ హేమంత్ కుమార్, ఆర్టీవో రాణి ,సి ఐ లు రెడ్డప్ప, సునీత, శ్రీధర్, శివరాముడు ,ధర్మవరం సబ్ డివిజన్లోని ఎస్ఐలు రవాణా శాఖ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎలుకల నివారణ సామూహికంగా చేపట్టాలి

## ఏవో పవన్ కుమార్ -ఎంపీడీవో గాయత్రి..



**బండి ఆత్మకూరు, జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-** మండలంలోని భోజనం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ,ఎంపీడీవో గాయత్రి ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రాఫ్టర్ 2025- 26 పథకం కింద మండలానికి 72 కేజీల బ్రోమోడియోలిన్ మందు రైతులకు ఎలుకల నివారణ కోసం ప్రతి రైతు సేవ కేంద్రంలో పంపిణీ చేస్తున్నామన్నారు.ఇందులో భాగంగా బుధవారం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో సామూహిక ఎలుకల నివారణకి కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులంతా అన్ని ప్రాంతాల్లో ఒకేసారి సామూహికంగా ఎలుకల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టాలని వారు సూచించారు. రైతులకు బ్రోమోడియోలిన్ మందును 100% రాయితీతో వ్యవసాయ, వ్యవసాయేతర ఖాళీ భూములు వద్ద ఎలుకల నివారణ కోసం వినియోగించాలన్నారు. ఎలుకల వల్ల వరి పిలకల దశలో 40 నుంచి 60 శాతం మేర నష్టం కలుగుతుందని, పూత దశలో అయితే 5 నుంచి పది శాతం మేర నష్టం కలగజేస్తాయన్నారు. ఎలుకలు చాలా తెలివైన జీవి అని ఇవి విత్తనాలను, నారు మొక్కలను, ఆకులు, కాండాలను, పూతను నాశనం చేస్తాయని వీటి నివారణకు సంబంధించి పొగపెట్టె విధానం, ఎలుకల సహజ శత్రువులను పెంపొందించే విధానం ఎర పద్ధతి లేదా రసాయన మందులు వినియోగం ద్వారా వీటిని నివారించవచ్చు,96 శాతం నూకలు, 2 శాతం నూనె, 2 శాతం బ్రోమోడియోలిన్ మందును కలిపి విషపు ఎరను తయారు చేసి పెట్టుకోవాలన్నారు.మొదటిరోజు పొలాలు, పొలం గట్లు, పోరంబోకులు, కాలువ గట్లు, రోడ్లు, బంజరు భూములు మొదలైన వాటిలోని అన్ని బొరియలను మూసివెయ్యాలి, రెండవ రోజు తిరిగి తెరిచిన బొరియలను లెక్కించి, బొరియలకు బ్రోమాడియోలోన్ (0.005%) ఎర ప్యాకెట్ ఏ 10 గ్రా / బొరియతో పెట్టాలి,10వ రోజు అక్కడ తెరిచి ఉన్న బోరియాలను గమనించి,మరల విషపూ ఎర్రను బొరియలో ఉంచాలి.15 రోజుల అనంతరం తిరిగి తెరిచిన బొరియలను గమనించి, బొరియల సంఖ్య మరియు నష్ట సూచిక పద్ధతుల ద్వారా ఎలుకలను నివారించుకోవాలని రైతులను ఏఓ కోరారు. అనంతరం బ్రోమోడియోలిన్ విషపు ఎర్రను ఎలా తయారు చేసుకోవాలి ఎలా ఉపయోగించాలని రైతులకు ప్రదర్శన ద్వారా తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రం సిబ్బంది సంబంధిత గ్రామాల్లో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది రామకృష్ణ అంజలి భాయ్, పంచాయతీ సెక్రెటరీ చంద్ర నాయక్ పలువురు రైతులు పాల్గొన్నారు.


**ఈ-పంట నమోదు త్వరగా పూర్తి చేయాలి..**

రబి 2025 బండి ఆత్మకూరు మండలంలో 28వేల ఎకరాలు పంటలు సాగు చేశారని, రైతుల సాగు చేసిన ప్రతి సర్వే నెంబరు ల్యాండ్ పార్సల్ ఈపంట నమోదు త్వరగా పూర్తిచేయాలని రైతు సేవా కేంద్ర సిబ్బందిని ఏఓ హెచ్చరించారు. రోజువారి టార్గెట్ 72 ల్యాండ్ పార్సిల్ ప్రతి సిబ్బంది పంట నమోదు పూర్తి చేయాలని వారు ఆదేశించారు

# 25న రథసప్తమికి తిరుమలలో ప్రత్యేక వాహన సేవలు

**ఆర్జిత సేవలతో పాటు, విఐపి దర్శనాలు నిలిపివేత**

**తిరుమల,జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-** ఈ నెల 25న రథ సప్తమిని వైభవంగా నిర్వహించాలని తితిదే ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్లో బుధవారం తితిదే అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి జిల్లా, తితిదే అధికారులతో శాఖల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు. రథ సప్తమి నేపథ్యంలో స్వామివారి ఆర్జిత సేవలు, ప్రత్యేక దర్శనాలు, కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేశారు. ఎన్ఆర్ఐలు, చంటి బిడ్డల తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగుల ప్రివిలేజ్ దర్శనాలూ నిలిపివేస్తున్నట్లు తితిదే వెల్లడించింది. తిరుపతిలో జనవరి 24 నుంచి 26 వరకు స్లాటెడ్ దర్శనం టోకెన్ల జారీని రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయడంతోపాటు బ్రేక్ దర్శనాలకు సంబంధించి జనవరి 24న ఎలాంటి సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తితిదే తెలిపింది.భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాలు, లడ్డూలు, రద్దీ నిర్వహణ, స్వచ్ఛ కార్యక్రమాలు, అత్యవసర సేవల విషయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. రథసప్తమి రోజున వాహన సేవల వివరాలు.. ఇలావున్నాయి. తెల్లవారుజామున 5.30 నుంచి 8 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం ఉంటుంది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గరుడ వాహనం తరవాత మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం నిర్వహిసతారు. మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం చేపడతారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం, సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం, రాత్రి 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనంతో ముగుస్తుంది.



# ద్విచక్ర వాహనదారులకు హెచ్చరిక

## హెల్మెట్ తప్పనిసరి.- ఎస్సై మహేష్.



**ఓబులవారిపల్లి జనవరి 21 రిపబ్లిక్ న్యూస్.**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి ధరించాలని ఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు బుధవారం పత్రిక ప్రకటన ద్వారా ద్విచక్ర వాహనదారులకు హెచ్చరిక జారీ చేశారు, ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం నేరమని వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం శ్రేయస్కరమని ప్రమాదాలను నివారించగలుగుతామని ఆయన వాహనదారులకు పిలుపునిచ్చారు, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే జరిమానా విధించడం మరియు కఠినంగా శిక్షించే అవకాశం కూడా ఉంటుందన్నారు ద్విచక్ర వాహనదారులు సమాచారాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలని ఆయన వాహనదారులకు సూచించారు, హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు హెల్మెట్ ధరించడం చట్టపరమైన బాధ్యతని ఇది వ్యక్తిగత భద్రతను కూడా రక్షిస్తుందని ఆయన అన్నారు, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడం వల్ల చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకముగా మారే అవకాశం ఉందని అయన అన్నారు, వాహనదారులు గుర్తింపు కలిగిన హెల్మెట్లను ధరించడం శ్రేయస్కరమని అన్నారు,వేగ నియంత్రణతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,పిల్లలు, యువత రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం అవసరమని అయన పేర్కొన్నారు.హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకొంటూ ఇతరుల ప్రాణాలకు ముప్పు కలగకుండా చూడవచ్చని సందర్భంగా ఆయన వాహనదారులకు పిలుపునిస్తూ హెచ్చరిక జారీ చేశారు, ఇది తక్షణం అమలులో ఉందని వాహనదారులు గమనించాలని కోరారు,

# పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన




**బండి ఆత్మకూరు, జనవరి 21,( రిపబ్లిక్ న్యూస్):-** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పశు వైద్య శిబిరాలకు విశేష స్పందన లభిస్తోంది. ఇందులో భాగంగా బుధవారం మండలంలోని భోజనం గ్రామంలో పశువైద్యాధికారి డాక్టర్ అనూష పశువులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఒక్క భోజనం గ్రామంలోనే సుమారు 63 పెద్ద పశువులు,45 దూడలకు,310 గొర్రెలు,మేకలకు నట్టల నివారణ కోసం నట్టల నివారణ మందు తాపించారు. అలాగే 195 పశువులకు బొబ్బర వ్యాధి టీకాలు వేశారు. 36 పశువులకు గర్భ సంబంధిత పరీక్షలు చేశారు. అలాగే పార్నపల్లె పశు వైద్య కేంద్రం పరిధిలోని సోమయాజులపల్లె గ్రామంలో పశువైద్యాధికారిని జోష్ణ పశువులకు వైద్య పరీక్షలు చేశారు. వీటిలో 62 పెద్ద పశువులు 34 దూడలు 156 గొర్రెలకు నటల నివారణ మందులు వేశారు. 27 గర్భకోష, చూడి పరీక్షలు చేయడం జరిగిందని పశువైద్యాధికారిని తెలిపారు. 16 పాడి పశువులకు భీమ చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పశువైద్య సిబ్బంది అర్జున్ జయశ్రీ గోపాలమిత్ర శంకర్ సాయిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# నవజాతి శిశువును వదిలి వెళ్లిన కసాయి తల్లి తండ్రిలు



**గుత్తి జనవరి 21( రిపబ్లిక్ న్యూస్ )**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని కుంట కట్ట వద్ద అప్పుడే పుట్టిన ఆడ నవజాత శిశువును కసాయి వ్యక్తులు వదిలి వెళ్లారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శిశువును పరిశీలించారు. అయితే అప్పటికే మృతి చెందింది. ఆస్పత్రికి తీసుకెళ్లారు. శిశువును వదిలిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. నవజాత శిశువు మృతిపై విచారణ గుత్తిలోని కుంట కట్ట వీధిలో ఓ ఇంటి వద్ద బుధవారం మృత ఆడ నవజాత శిశువు దొరికిన విషయం తెలిసిందే. ఎవరు వదిలిపోయారు? అనే విషయంపై సీఐ రామారావు, సీడీపీఓ ఎల్లమ్మ, సూపర్వైజర్ రాజేశ్వరి పూర్తిస్థాయిలో విచారణ, దర్యాప్తు చేపట్టారు. స్థానికులే అక్కడ మృత శిశువును పడేశారా? లేక ఇతర ప్రాంతాలు వారు వదిలివేశారా? అనే విషయాలపై దర్యాప్తు చేపట్టారు. శిశువు దొరికిన ప్రాంతంలో కూడా విచారణ చేపట్టారు.

# గడ్డి వాములు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు



**గుత్తి జనవరి 21 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని బీసీ కాలనీలో బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో ఐదుగురు రైతులకు చెందిన ఎనిమిది వాములు పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో వరిగడ్డి, సొప్పు, శనగపొట్టు వాములు అగ్నికి ఆహుతయ్యాయి. స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. దీనివల్ల రైతులకు భారీగా నష్టం వాటిల్లింది. సంఘటనా స్థలాన్ని సీఐ రామారావు, పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన డిసిసిగా బాధ్యతలు చేపట్టిన బోయ క్రాంతి నాయుడు

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే మా లక్ష్యం





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 21)**

రాహుల్ గాంధీ ని దేశ ప్రధాని చేయడమే తమ ప్రధాన లక్ష్యమని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు స్పష్టం చేశారు.

బుధవారం కర్నూలులోని జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో నిర్వహించిన పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ

ఈ రోజు తన జీవితంలో మరపురాని రోజని, చదువు పూర్తయి ఉద్యోగం వచ్చినప్పటికీ ఇంత ఆనందం కలగలేదని తెలిపారు. తనపై పార్టీ పెట్టిన బాధ్యతను పూర్తిగా అర్థం చేసుకుని, అందరి నాయకులు, కార్యకర్తల సహకారంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటించిన కేంద్ర, రాష్ట్ర కమిటీ పరిశీలకులు చేసిన అధ్యయనం, నాయకుల అభిప్రాయాల ఆధారంగా తనను డిసిసి అధ్యక్షుడిగా నియమించినందుకు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. తాను వయసులో చిన్నవాడినైనా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో విద్యార్థి నాయకుడిగా, యూనివర్సిటీ అధ్యక్షుడిగా పనిచేసి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశానని గుర్తు చేశారు. జిల్లాలో పేదల గృహాలు, ఉపాధి హామీ పథకం, సాగునీరు, తాగునీరు, రోడ్లు, విద్యుత్ వంటి అభివృద్ధి కార్యక్రమాలన్నీ కాంగ్రెస్ పార్టీ కృషి ఫలితమేనని తెలిపారు.

కర్నూలు జిల్లా కరువు ప్రాంతమని, వలసలు పెరుగుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ తరఫున ఎప్పటికప్పుడు లేవనెత్తుతున్నామని చెప్పారు. రాష్ట్రానికి బీజేపీ చేసింది ఏమీ లేదని విమర్శించారు.

ప్రస్తుతం కళా వెంకట్రావు భవనం ప్రజా భవనంలా పనిచేస్తోందని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తానని, ప్రతినెల సర్వసభ్య సమావేశాలు, కార్యవర్గ సమావేశాలు నిర్వహిస్తామని, కార్యకర్తలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ప్రతి గురువారం ప్రజా ఫిర్యాదుల వేదిక ఏర్పాటు చేసి, లీగల్ సెల్ కమిటీల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. విద్య, ఉపాధి, నిరుద్యోగం, పరిశ్రమలు, నీరు, ఆరోగ్యం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

వచ్చే ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించడమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను నిలబెడతామని తెలిపారు.

తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గద్వాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. రాజీవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ ఎం. సుధాకర్ బాబు, ఐఎన్టీయూసీ, ఎస్సీ, ఎస్టీ, యూత్ కాంగ్రెస్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్ తదితర విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చెంతన రైల్వే స్టేషన్ నిర్మించాలి.

## దక్షిణ మధ్య రైల్వే జీఎంకు భక్తులు, గ్రామస్తుల విన్నపం.



**పాణ్యం, ప్రతినిధి, జనవరి,21,(ప్రజా రిపబ్లిక్ న్యూస్),** మండలం లోని స్థానిక ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన కొత్తూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం సమీపంలోని నందివర్గం వద్ద రైల్వే స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ (జీఎం) సంజయ్ కుమార్ శ్రీవాత్సవ్‌కు విన్నవించారు. బుధవారం గుంటూరు గుంతకల్లు మార్గంలో రైల్వే డబ్లింగ్, విద్యుదీకరణ పనుల తనిఖీ కోసం నంద్యాల విచ్చేసిన ఆయనను ఆలయ ఈవో ఎం.రామకృష్ణ, ప్రధాన అర్చకులు నారాయణ శర్మ, సురేష్ శర్మ, బి. సుబ్బారెడ్డి తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన కొత్తూరు క్షేత్రానికి నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారని, రైలు సౌకర్యం లేకపోవడంతో సుదూర ప్రాంతాల వారు ఇబ్బందులు పడుతున్నారని వారు జీఎం దృష్టికి తీసుకెళ్లారు. నందివర్గంలో స్టేషన్ నిర్మిస్తే కొత్తూరుతో పాటు చుట్టుపక్కల ఉన్న గగ్గటూరు, అనుపూరు, జిల్లెల్ల, గోపవరం వంటి పలు గ్రామాలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. ఈ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూల నిర్ణయం తీసుకోవాలని భక్తులు, గ్రామస్తులు కోరారు.

# రైల్వే కోడూరులో వైసీపీని వీడి టిడిపి లోకి భారీ వలసలు.





**ఓబులవారిపల్లి జనవరి 21 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు నియోజకవర్గం లో ముక్కారూపానంద రెడ్డి నాయకత్వ ప్రతిభ ఆయనపై ఉన్న నమ్మకం కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం, ప్రజాపాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముక్కా రూపానందు రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి పలువురు ప్రముఖ నాయకులు వైసిపి ని వీడి టిడిపి పార్టీ లోనికి బుధవారం అధికారికంగా చేరడం జరిగినది,

రైల్వే కోడూరు మండలం చియ్యవరం పంచాయతీ కే.ఆర్. కండ్రిగ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ముద్దనూరు రామచంద్ర రాజుతో పాటు ముద్దనూరు నరసింహారాజు, హేమాద్రి చంద్రశేఖర్ రాజు, పామదుష్టి భాస్కర్ రాజు, ముప్పాల చెంచు రామరాజు, పద్మరాజు గంగరాజు, కీర్తిపాటి వెంకటరమణ రాజు, పామదుష్టి విజయ వర్మ రాజు మరియు 60 కుటుంబలు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే గంగరాజు వెంకటేశ్వరరాజు, నంబూరి శ్రీనివాసరాజు, ఎన్ఎస్ఆర్ రాజు, గోవర్ధన్ నాయుడు, సుబ్బ రాఘవ నాయుడు, వెంకట సుబ్బరాజు కూడా పార్టీకి తమ మద్దతు ప్రకటించారు.

ఉమ్మడి జిల్లాల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్, రైల్వే నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి పార్టీలో చేర్చుకోవడం జరిగినది,

ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలోని అన్ని పంచాయతీలు గ్రామాలలోని వీధులలో సైతం తిరిగి గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా పనిచేస్తున్నది కూటమి ప్రభుత్వం అని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం, లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ కొత్త కొత్త పథకాలు ప్రవేశపెడుతూ ప్రజా రంజకమైన పాలనలో రాష్ట్రం ముందుకు సాగుతోందని అన్నారు. గ్రామాల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీపై ఉన్న నమ్మకం,విశ్వాసమే ఈ చేరికలకు నిదర్శనమని ఆయన వ్యక్తం చేశారు . రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజల తరఫున నిరంతరం అవిశ్రాంతం పనిచేస్తూ ముందుకు సాగుతామని ఆయన నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. యువ నేత ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి సీఎం చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలన, రూపానంద రెడ్డి నాయకత్వ నమ్మకం పై పార్టీలో చేరిన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసే దిశగా ఈ చేరికలు కీలకంగా మారనున్నాయని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం మాజీ సర్పంచి ముద్దనూరు రామచంద్ర రాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో ముక్కారూపానంద రెడ్డి ఇంతింతై ఓటుడింతై అన్నట్లు నియోజకవర్గంలో వీధి వీధి గ్రామ గ్రామాన తిరిగి ప్రజా సమస్యలను పరిష్కరించడంలోనూ పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని కలిగించడంలోనూ దూసుకుపోతున్నారని ఆయన విధానం ప్రభుత్వ అభివృద్ధి చూసి తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగినదని పార్టీ అభివృద్ధికి గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రాయికల్ ఇటిక్యాల లో ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు




**రాయికల్ పట్టణం జనవరి 21( రిపబ్లిక్ న్యూస్)**

భక్త మార్కండేయ స్వామి జయంతివేడుకలను పద్మశాలి యువ నేత సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు భోగరాజు మాట్లాడుతూ.. బ్రహ్మ తన నుదుటిన 16 సంవత్సరాల ఆయుష్షు ఇచ్చినప్పటికి తను శివారాధన, భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో గురువుల పట్ల వినయ విధేయలతో యమధర్మరాజుని ఎదురించి చిరంజీవిగా నిలిచాడు. మార్కండేయ పురాణం రాసి నేడు మానవజాతికి ఆదర్శ ప్రాయుడయ్యాడని కొనియాడారు. నేడు మార్కండేయ పద్మశాలి నేతన్నల కుల దైవంగా పూజలందుకుంటున్నాడని కొనియాడారు. అనంతరం పద్మశాలి యువనేత సేవా సంఘం సభ్యులు సన్మానించారు అలాగే రాయికల్ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కూడా భక్త మార్కండేయ జయశీతి ఉత్సవాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమలలో అధ్యక్షుడు భోగ రాజేశం ఉపాధ్యక్షుడు దాసరి గంగాధర్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల నరేష్ కోశాధికారి అడెపు నర్సయ్య మాజీ అధ్యక్షులు మేకల కాంతారావు ఇటిక్యాలలో యువ నేత సంగం ఉపాధ్యక్షులు సామల్ల మహేష్, కోశాధికారి ఆడెపు రాజు, పద్మశాలి సేవ సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు రాము, దాసరి నవీన్ భోగా రాజ్ కుమార్ తాళ్ల అంజయ్య స్వర్గం నితిన్ భోగ రాకేష్ సంపత్ పవన్ రాజేశం కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ కాలనీలో ముళ్ళ చెట్లు తొలగింపు



**ఎమ్మిగనూరు, జనవరి, 21,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాలతో పట్టణ ఎస్సీ కాలనీ నందు ముళ్ల కంపులో చెట్లను తొలగిస్తూ శుభ్రం చేయిస్తూ ఉన్న తెలుగుదేశం నాయకులు వార్డ్ ఇంచార్జ్ నాయికంటి అంబేద్కర్ మరియు కోపరేటివ్ టౌన్ బ్యాంకు డైరెక్టర్ కదిరి కోట షాలేము, మరియు ఆయా కాలినివాసులు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి కి మునిసిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి కూటమి ప్రభుత్వానికిని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్రి బాలు దానియేలు, జగతపు జయరాజు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలను మెడికల్ హబ్ గా మార్చుతా

## రూ. 235 కోట్లతో 450 పడకల ఆసుపత్రి భవనానికి భూమి పూజ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.





**రాయికల్ పట్టణం జనవరి21( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లాలో అందుబాటులోకి రానున్న అన్ని రకాల ఆధునిక వైద్య సేవలు మెడికల్ కళాశాల, క్రిటికల్ కేర్ యూనిట్, మెడిసిన్ స్టోర్, 450 పడకల ఆస్పత్రి ఏర్పాటుతో మెడికల్ హబ్ గా మారనుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్దులు, వికలాంగులు, ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు

రూ. 235 కోట్లతో నిర్మించనున్న 450 పడకల ఆస్పత్రి భవనాలకు మరియు క్రిటికల్ కేర్ భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లతో కలిసి మంగళవారం భూమి పూజ చేశారు

ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ:

జిల్లా కేంద్రంలో మాతా, శిశు ఆరోగ్య కేంద్రం, మెడికల్ కళాశాల దగ్గర రూ. 235 కోట్లతో 450 పడకల ఆస్పత్రిని నిర్మించుకోబోతున్నామని అన్నారు. అలాగే రూ. 23.5 కోట్లతో నిర్మించిన క్రిటికల్ కేర్ యూనిట్, రూ.3 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ మెడిసిన్ స్టోర్లను ప్రారంభించుకున్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా ప్రజలతో పాటు చుట్టు పక్క జిల్లాలకు చెందిన ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రానుందని అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి క్రిటికల్ కేర్ ఏర్పాటుతో అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. క్రిటికల్ కేర్, నూతన ఆస్పత్రి జిల్లాలోని 20 మండలాలు, ఐదు మున్సిపాలిటీల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సహకారంతో జిల్లా కేంద్రంలో విద్య, వైద్యానికి అత్యధిక నిధులు మంజూరయ్యాయని తెలిపారు. క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభంతో దయాలసిస్, అత్యవసర ప్రసూతి శస్త్ర చికిత్సలు, మూడు ఆపరే షన్ థియేటర్లు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. జగిత్యాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, జగిత్యాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు

రానున్న బడ్జెట్ సమావేశాల్లో జగిత్యాల జిల్లాకు ప్రత్యేక మెడికల్ బిల్లు పెట్టేవిధంగా కృషి చేస్తానని తెలిపారు.

జిల్లా వైద్యశాలకు కావాల్సిన పరికరాలు, బడ్జెట్ పరంగా అన్నివిధాలా జిల్లా మంత్రి గా కృషి చేస్తానని తెలిపారు.అన్నిరకాల వసతులు డాక్టర్లకు కావాల్సిన సౌకర్యాలు, ఫ్యాకల్టీ పరంగా, పరికరాల పరంగా, అన్నిరకాల సదుపాయాల గురించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. జిల్లాలోని ప్రయివేట్ హాస్పిటల్స్ కు ధీటుగా మన జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో అన్నిరకాల వసతులు, పరికరాలు, అనుభవజ్ఞులైన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారు. ప్రాణాలను కాపాడే గొప్ప అవకాశం వైద్యులకి మాత్రమే ఉన్నదని జిల్లా ప్రాంత ప్రజలకు గొప్ప వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు. జిల్లాలోని పేద ప్రజలకు ఆర్థికంగా వెనుకబడిన వారికి జగిత్యాల ప్రాంతంలో క్రిటికల్ కేర్ హాస్పిటల్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆక్సిజన్ వెంటిలేటర్ ఇతర సదుపాయాలు ఉన్నాయని తెలిపారు.

జిల్లా అభివృద్ధికి వందల కోట్ల నిధుల మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి, మంత్రులకు జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ: నాలుగు వైపుల రహదారి తో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా 450పడకల ఆసుపత్రి జగిత్యాల లో నిర్మాణం మరియు క్రిటికల్ కేర్ యూనిట్ ప్రారంభోత్సవం చేయటం జరిగిందని అన్నారు. తద్వారా రోడ్డు ప్రమాద,అత్యవసర ప్రసూతి బాధితులకు చాలా ఉపయోగం అని తెలిపారు. ఎన్ ఎం సి గైడ్ లైన్ ప్రకారం మెడికల్ కాలేజీ కి150 పడకల ఆసుపత్రి ఉండాలని అన్నారు. 150పడకల ఆసుపత్రి ఉండడం తో 450 పడకల ఆసుపత్రి జగిత్యాలకు వచ్చిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి మంత్రులు కృషితో నూతన ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ చొరవతో 40కోట్ల నిధులు మంజూరు తో మెడికల్ కాలేజీ పనులు త్వరిత గతిన జరుగుతున్నాయని తెలిపారు

మెడికల్ కళాశాల కు అవసరమైన వైద్యులు నర్సింగ్ స్టాఫ్ కు ప్రభుత్వం ద్వారా గతంలోనే అనుమతులు పొందడం జరిగిందని తెలిపారు. గుండె నరాలు ప్లాస్టిక్ సర్జరీ ఇలా సూపర్ స్పెషాలిటీ వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని అన్నారురాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవ తీసుకుని జగిత్యాలకు అంబులెన్స్ ఎమ్మారై స్కాన్,వైద్య విద్యార్థులకు గ్రామాల్లో వైద్య



సేవలు గాను 3 బస్సు లు అవసరం ఉంటుంది అని మార్చురి వ్యాన్ కూడా అవసరం ఉందని వినతి పత్రాన్ని అందజేశారు

రాష్ట్రం లోనే అత్యధికంగా16 పల్లె దవాఖాన లు జగిత్యాలకు మంజూరు అయ్యాయని తెలిపారు. 5వేల ఇండ్లు కు ఒక బస్తీ దవాఖాన అవసరం ఉందని మంజూరు చేయాలనీ కోరారు

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ:

జిల్లా ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. వైద్యానికి కావలసిన అన్ని రకాల పరికరాలు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జగిత్యాల జిల్లా మెడికల్ హాబ్ గా తయారైందని జిల్లా ఆస్పత్రిలో అనుభవజ్ఞులైన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారని జిల్లా ప్రజలు అందరు ప్రభుత్వం అందిస్తున్న అన్నిరకాల వైద్యసదుపాయాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల ఆర్డీవో పులిమధుసూదన్గౌడ్, మెడికల్ ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, డి.ఎం.ఎచ్.వో సుజాత, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, వైద్య విద్యార్థులు, ఆశ వర్కర్లు, మరియు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## మెదక్ 10వవార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా అప్లికేషన్ చేసిన వనం వెంకటేశం లత



**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 21 ( రిపబ్లిక్ న్యూస్)**

మెదక్ జిల్లాకేంద్రంలోని మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ మున్సిపల్ కౌన్సిలర్.అభ్యర్థుల అప్లికేషన్ ఫామ్ ని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగాధర్. గారికి సమర్పించడం జరిగింది అప్లికేషన్ పదోవపాడు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ ఇవ్వాలని అప్లికేషన్ సమర్పించడం జరిగింది

## రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా కీర్తి నాగరాజు

**రాయికల్ పట్టణం జనవరి 21( రిపబ్లిక్ న్యూస్)**



తెలంగాణ లో దాదాపు 47 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులురెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో భారీగా గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్ల బదిలీలు.

ఇందులో భాగంగా రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ ను చొప్పదండికి బదిలీ చేసి అతని స్థానంలో రాయికల్ మున్సిపల్ కమిషనర్ గా కీర్తి నాగ రాజు ను నియమించారు

## దేవుడు వేడుకల్లో భాస్కర్ల చంద్రశేఖర్



**ఎమ్మిగనూరు, జనవరి, 21,(రిపబ్లిక్ న్యూస్) :**

మండలం మాచుమన్ దొడ్డి గ్రామాన్ని కర్నూలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు శ్రీ భాస్కర్ల చంద్రశేఖర్ సందర్శించారు. ఈ సందర్భంగా కందనాతి మారెమ్మవ్వ దేవర ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం గ్రామంలోని కమ్మ గవి లింగప్ప, కుమ్మరి శిలన్న, గొల్ల ఉరుకుందు, వెంకటేష్, వీరుపాక్షి ల నివాసాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్లయ్య, నందవరం పీఏసీఎస్ అధ్యక్షులు జి గోపాల్, క్లస్టర్ కన్వీనర్ కమ్మ హనుమంతు, టౌన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పర వీరేంద్ర, సెక్రటరీ కమ్మ మహేంద్రబాబుతో పాటు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

## వైష్ణవి దేవి ఆలయంలో శారద నవరాత్రులు

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 21 రిపబ్లిక్ న్యూస్**



స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయం చౌడేపల్లి మండలం, పుదీపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శారదా నవరాత్రుల్లో మూడవ రోజున అమ్మవారికి ఉదయమే ఆలయ అర్చకురాలు శ్రావణి పంచామృత అభిషేకం చేసి అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చౌడేపల్లి పుంగనూరు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈరోజు ఉభయ దారులుగా పుంగనూరుకు చెందిన నవత ట్రాన్స్పోర్ట్ పురుషోత్తం, వసంత ఉభయ దారులుగా వ్యవహరించారు.

## మూఢనమ్మకాలను నమ్మొద్దు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 21 రిపబ్లిక్ న్యూస్**

మూఢనమ్మకాలను విడిచి శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఎంఈఓ కేశవరెడ్డి అన్నారు మండలంలోని పంచాయతీ కేంద్రం కాకతీలో ఇటీవల క్షుద్ర పూజల కలకలం పై ఆయన విద్యార్థులు గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ పాతకాలంలో వైజ్ఞానిక శాస్త్రం అభివృద్ధి చెందకపోవడం వల్ల ప్రజల్లో అనేక మూఢనమ్మకాలు ఉన్నాయని మంత్రాలు తంత్రాలు చేతబడి దయ్యాలు భూతాలు లాంటి మూఢనమ్మకాలు ఉండేవన్నారు కానీ ఇప్పుడు వైజ్ఞానిక శాస్త్రం అభివృద్ధి చెందడం వల్ల అవన్నీ తప్పని తెలిసిందన్నారు ప్రజలు అందరూ మూఢనమ్మకాలను నమ్మరాదని ఏమైనా అనారోగ్య సమస్యలు ఉంటే వైద్యశాలకు వెళ్లి వైద్యులను సంప్రదించాలని కోరారు. అంతేకానీ క్షుద్ర పూజలు చేస్తే ఫలితం ఉండదు క్షుద్ర పూజలు వల్ల ఇతరులను ఇబ్బంది పెట్టాలనుకోవడం అప్రజా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దామోదరం, ఉపాధ్యాయులు శ్రీధర్, ఏవి సుబ్రహ్మణ్యం, శ్రీలత, ప్రసన్నకుమారి, పూర్ణిమ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జగన్మోహన్ రెడ్డి నీ కలిసిన 5వార్డ్ ప్రజలు



**ఆదోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 21( రిపబ్లిక్ న్యూస్ )**

ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికలుగ్రామంలో ఓరాహోరీ పోరు నడుస్తున్న సందర్భంలో వార్డుల వారీగా స్థానికంగా ఉంటు మా మధ్యలో మాతో నిలిచే మా బిడ్డ అతనికి అవకాశం కల్పించాలనికోరుతూ ఇతరులు వచ్చి పెత్తందారి పోకడలు చేయడం తగదు అని హెచ్చరిస్తూ వార్డుల వారీగా ఉన్నటువంటి ప్రజలు మాకు అందుబాటులో ఉన్నటువంటి మా బిడ్డ మా నాయకుడు అయితే ఎల్లవేళలా మాకు అందుబాటులో ఉంటాడు మా తోడునీడగా నిలుస్తాడాని కోరుకుంటున్నారు కానీ వార్డులలో పెత్తందారుల ఎత్తుగడలు సాగుతున్నాయని తెలిసి తమ వార్డు ప్రజలుఉన్నటువంటి ఇది ఎన్నటికి సరి అయినది కాదు అని గమనించిన ప్రజలు వారి వారి అభిప్రాయాలను అసలైన నాయకుడిని మీ ముందు నిలబెడతామని అందరూ కలిసి నిర్ణయించుకున్న సమయం 5వ వార్డులో ఏర్పడుతుంది ఇది గమనించి అణగారిన వర్గాలు అని చిన్న చూపు చూడటం తగదు అని ప్రజలు నిర్ణయించుకున్నారు ఈ సారి మా బిడ్డకు పట్టం కడతామని తెలుపుతు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..... మా మధ్యలో మాతో నిలిచే మా బిడ్డ అతనికి అవకాశం కావాలి కోరుతూ ఇతరులు వచ్చి పెత్తందారి పోకడలు చేయడం తగదు అని హెచ్చరిస్తూ వార్డుల వారీగా ఉన్నటువంటి ప్రజలు మాకు అందుబాటులో ఉన్నటువంటి మా బిడ్డ మా నాయకుడు అయితే ఎల్లవేళలా మాకు తోడునీడగా నిలుస్తాడాని కోరుకుంటున్నారు కానీ వార్డులలో పెత్తందారుల ఎత్తుగడలు సాగుతున్నాయని తెలిసి ఉన్నటువంటి ప్రజలు ఇది ఎన్నటికి సరి అయినది కాదు అని గమనించిన ప్రజలు వారి వారి అభిప్రాయాలను అసలైన నాయకుడిని మీ ముందు నిలబెడతామని అందరూ కలిసి నిర్ణయించుకున్న సమయం 5వ వార్డులో అనూష అరవింద్ గారికి అవకాశం కల్పించాలని వార్డులో ఉన్న ప్రజలందరూ వచ్చి తమ తమ అభిప్రాయాలను రాష్ట్ర నాయకులు అయినటువంటి సీనియర్ నాయకుడిగా జగన్మోహన్ రెడ్డి గారి దగ్గరికి వచ్చి వారి మనసులో ఉన్న మాటని చెప్పి అనూషకు ఐదో వార్డ్ కౌన్సిలర్ టికెట్ ఇప్పించాలని వాళ్లు కోరడం జరిగింది దానికి జగన్మోహన్ రెడ్డి గారు సానుకూలంగా స్పందిస్తూ మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తానని ఆయన ఇచ్చినట్టు తెలుస్తుంది

## రాజనాల బండ హుండీ ద్వారా రూ 57 వేల ఆదాయం

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 21 రిపబ్లిక్ న్యూస్**





సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ ప్రసన్న ఆంజనేయస్వామి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలోని హుండీ ద్వారా రూ 57,935లు ఆదాయంగా వచ్చినట్లు టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ తెలిపారు. బుధవారం గత 4 నెలలకు గాను హుండీ లెక్కింపు నిర్వహించారు ఇందులో భాగంగా నగదును భక్తులు స్వామి వార్లకు సమర్పించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి పరకామణి సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలలో రాయికల్ విస్డం విద్యార్థుల ప్రతిభ

**రాయికల్ పట్టణం జనవరి 21( రిపబ్లిక్ న్యూస్)**



చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ తరపున ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బుధవారం ముచింతల్ లోని జీవా ప్రాంగణంలో సర్టిఫికెట్లు బహుమతులు ప్రధానం చేశారు. వ్యాసరచన పోటీలో ఎద్దండి రుప్య రెడ్డి జిల్లా స్థాయి మొదటి బహుమతి పొందగా, ఉపన్యాస పోటీలో పోతుగంటి శ్రీ తేజ మొదటి బహుమతి సాధించింది జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి వారు సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారుజిల్లా స్థాయిలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థినులను ప్రజ్ఞా వికాస్ రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు విస్డం హైస్కూల్ కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి డైరెక్టర్ నివేదితారెడ్డి ఉపాధ్యాయ బృందం తదితరులు అభినందించారు.

## టి ఆర్ నగర్ లో 1.5 కోట్లతో వయోవృద్ధుల సదనం ప్రారంభించిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**రాయికల్ పట్టణం జనవరి 21( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో 1.5 కోట్ల తో ప్రభుత్వ వయో వృద్ధుల సదనం ప్రారంభించి,బైపాస్ రోడ్డు లో వృద్ధుల కోసం ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఎస్పీ అశోక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజెంగి నందయ్య జిల్లా అధికారి డా.నరేష్, రాజ్ కుమార్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్,చాంద్ పాషా,శ్రీరామ్ భిక్షపతి,హరి అశోక్,శ్రీనివాస్,గంగరాజం,రాయికల్ మాజీ మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ నెంబర్ ముఖీద్ నియోజకవర్గ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదోని డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

## - బుట్టా శివ నీలకంఠ




**ఎమ్మిగనూరు, జనవరి, 21(,రిపబ్లిక్ న్యూస్)**
24న జరిగే ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని తలపెట్టిన బందుకు సంపూర్ణ మద్దతు బుట్టా శివ నీలకంఠ ఆదోని డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే ప్రజల న్యాయమైన డిమాండ్‌కు మద్దతుగా, ఈ నెల 24వ తేదీన జరగనున్న ఆదోని జిల్లా బందులో పాల్గొనాలని కోరుతూ ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారి భర్త, బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ ని ఎమ్మిగనూరులోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక గారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు ఆదోని డివిజన్ ప్రత్యేక జిల్లా అర్హతలు, పరిపాలనా అవసరాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీ బుట్టా శివ నీలకంఠ గారికి సవివరంగా వివరించారు. భౌగోళిక విస్తీర్ణం, జనాభా, చారిత్రక ప్రాధాన్యత, ఆర్థిక వనరుల పరంగా ఆదోని డివిజన్ అన్ని విధాలా ప్రత్యేక జిల్లాగా ప్రకటించడానికి అర్హమని వారు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రాలు దూరంగా ఉండటంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం ప్రత్యేక జిల్లా మాత్రమేనని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న ఆదోని జిల్లా బందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందించాలని, పార్టీ నాయకులు, కార్యకర్తలు బందులో పాల్గొనేలా సహకరించాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆదోని జిల్లా బందుకు సంబంధించిన పోస్టర్లను శ్రీ బుట్టా శివ నీలకంఠ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ బుట్టా శివ నీలకంఠ మాట్లాడుతూ, ఆదోని డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే న్యాయమైన ప్రజా డిమాండ్‌కు మద్దతుగా ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్న బందును ఎమ్మిగనూరు పట్టణంలోని వ్యాపారులు, విద్యా సంస్థల అధినేతలు, పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువజనులు, మేధావులు, విద్యావంతులు, ఉద్యోగస్తులు, వివిధ సంస్థల అధినేతలు, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా, స్వతహాగా పాల్గొని తమ వంతు మద్దతు తెలియజేయాలని కోరారు. ఈ బందు ద్వారా ప్రజల ఐక్యతను చాటుతూ, ఆదోని జిల్లా సాధన ఉద్యమాన్ని మరింత బలపర్చాలని, తమ సంపూర్ణ మద్దతుతో ఈ బందును విజయవంతం చేయవలసిందిగా ఆయన పిలుపునిచ్చారు. బిఆదోని డివిజన్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే డిమాండ్ ప్రజల న్యాయమైన ఆకాంక్ష అని పేర్కొన్నారు. పరిపాలన ప్రజలకు చేరువ కావాలంటే, ప్రాంతీయ అభివృద్ధి వేగవంతం కావాలంటే ఆదోని డివిజన్‌కు జిల్లా హోదా తప్పనిసరిగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ఉద్యమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు, సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, అలాగే 24న జరిగే బందులో పార్టీ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పాల్గొంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే. ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి , జిల్లా చేనేత అధ్యక్షులు యంకె శివ ప్రసాద్ గారు, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు కోరిశెట్టి మధుబాబు , పట్టణ కార్యవర్గ సభ్యులు గురువ మాభాష , 3వ వార్డు ఇన్‌చార్జ్ చేనేత మళ్ళీ పాల్గొని తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. బిఅలాగే ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు కామలే గణేష్ , సత్యనారాయణ రెడ్డి, ఉదయ్ , కాజా , శేఖర్ , సత్యన్న , బాలరాజు,, సీపీఐ రంగన్న, తిమ్మగురుడు గారు, రాజీవ్ , రఘునాథ్ , కృష్ణ , బతకన్న, తదితరులు ఈ సమావేశంలో పాల్గొని ఆదోని డివిజన్ ప్రత్యేక జిల్లా సాధన ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ఐదో వాడు స్వతంత్ర అభ్యర్థి తుడుం కీర్తన అశోక్.

**అందోల్ జనవరి 21 ( రిపబ్లిక్ న్యూస్**
ఆందోల్ జోగుపేట మున్సిపాలిటీ పరిధిలో రసవత్తరంగా సాగుతున్న నువ్వా నేనా అంటూ ఐదోవాడు అభ్యర్థి దామోదర్ రాజనర్సింం ఆశీస్సులు తీసుకొని నేను ముందుకొస్తున్న అంటూ తుడుం కీర్తన అశోక్ బరిలో ఉన్నారు. ఎమ్మెల్యే ఎలక్షన్లో ప్రతి ప్రజలకు ముందుండి గెలిపించిన ఘనత తుడుమ అశోక్ గాని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు . ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న గ్రామ అభివృద్ధి అంటే మన ఐదోవాడు గ్రామ ప్రజలు ఇంతకుముందు టిఆర్ఎస్ ప్రభుత్వం చేయాలని పనులు మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు తీసుకొని అభివృద్ధికై మీ ముందుకు వస్తున్న తుడుం కీర్తన అశోక్ వస్తున్నాం అభివృద్ధి అంటే మంత్రి ఆశీస్సులు తీసుకొని మన వార్డ్ ప్రజలకు రావాల్సిన పథకాలు కానీ ఇందిరమ్మ ఇల్లు గాని డబుల్ బెడ్ రూమ్ కానీ ప్రతి ఒక్క ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు ముందుండి ప్రజల వద్దకు చేరేలా నేను చూస్తానని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు కాకుండా త్రిష దామోదర్ రాజనర్సింహ తీసుకొని ఆశీస్సులు తీసుకొని తుడుం కీర్తన అశోక్ ప్రజాసేవకై మీ ముందు ఉంటానని ఆయన అన్నారు.

## సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేషపూరితమే అన్న మద్రాస్ హైకోర్టు



చెన్నై,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
:తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2023లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేష పూరితమైనవే అని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగమేనని వ్యాఖ్యానించింది. ఉదయనిధి వ్యాఖ్యలను విమర్శిస్తూ.. భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై దాఖలైన కేసును హైకోర్టు కొట్టేసింది. ఉదయనిధి 2023లో చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ.. మాలవీయ చేసిన పోస్టు నేరం కిందకు రాదని పేర్కొంది. సనాతన ధర్మాన్ని అనుసరించేవారే లక్ష్యంగా చేసిన రెచ్చగొట్టే ప్రసంగానికి అది ప్రతిస్పందన మాత్రమేనని స్పష్టం చేసింది. ఉదయనిధి ఉపయోగించిన పదజాలంపై అసహనం వ్యక్తంచేస్తూ.. ఆయన చేసిన వ్యాఖ్యలు విద్వేష పూరిత ప్రసంగం కిందకే వస్తాయని పేర్కొంది. తమిళనాడులో మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, ఇతర రాష్ట్రాల్లో కొన్ని కేసులు నమోదైన విషయాన్ని ప్రస్తావించింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అని వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది.

# మావోయిస్టు అడ్డాలో పోలీసుల పాగా

## కర్రెగుట్టలో వెలిసిన సిఆర్‌పిఎఫ్ క్యాంప్




ములుగు,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-**
దశాబ్దాలుగా మావోయిస్టులకు సురక్షిత ప్రాంతంగా, వారి ఆయుధ కర్మాగారాలకు , ముఖ్య నాయకులకు షెల్టర్ జోన్‌గా ఉన్న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతం ఇప్పుడు పోలీసుల అధీనంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంలో భాగంగా, వెంకటాపురం మండలం పామునూరు గ్రామ పరిధిలోని కర్రెగుట్టలపై నూతనంగా ఎఫ్.ఓ.బి బేస్ క్యాంప్‌ను అధికారులు ప్రారంభించారు. సి.ఆర్.పి.ఎఫ్ 39వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బేస్ క్యాంప్‌ను సి.ఆర్.పి.ఎఫ్ ఐజీ త్రివిక్రమ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది దేశ భద్రతా చరిత్రలో ఒక గొప్ప రోజని అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వ చొరవతో, మురుమూరు బేస్ క్యాంప్ ఏర్పాటు చేసిన కేవలం రెండు నెలల వ్యవధిలోనే దుర్భేద్యమైన కర్రెగుట్టలపై పట్టు సాధించి ఈ రెండో క్యాంప్‌ను ఏర్పాటు చేయడం విశేషమని ఆయన కొనియాడారు. ఈ బేస్ క్యాంప్ ఏర్పాటు వెనుక అధికారుల , ఇంజనీర్ల అలుపెరగని కృషి దాగి ఉంది. వాజేడు మండలం మొరుమూరు బేస్ క్యాంప్ నుండి కర్రెగుట్టల వరకు సుమారు 8.3 కిలోమీటర్ల మేర దట్టమైన అటవీ ప్రాంతంలో రహదారిని నిర్మించారు. భారీ యంత్రాలు, క్రైన్‌ల సహాయంతో గుట్టలపై విశాలవంతమైన రహదారిని నిర్మించడానికి అధికారులు సుమారు 50 రోజుల పాటు అహోరాత్రులు శ్రమించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో ఇప్పుడు బలగాల రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, మావోయిస్టుల కదలికలకు అడ్డుకట్ట పడింది. బేస్ క్యాంప్ ప్రారంభం అనంతరం ఐజీ విక్రమ్ పామునూరు గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో జెల్లా, డోలి, తడపాల మీదుగా మరిన్ని రహదారులు నిర్మించి బేస్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టుల ముఖ్య క్యాడర్ ఇప్పటికే లొంగిపోయారని, ప్రస్తుతం కొన్ని చిన్న పార్టీలు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వారు కూడా తెలంగాణ పోలీసులు పిలుపునిచ్చిన 'పోరు కన్నా ఊరు మిన్న' కార్యక్రమం ద్వారా లొంగిపోయి, ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాసాన్ని అందిపుచ్చుకుని జనజీవన ప్రవంతిలో కలవాలని ఆయన పిలుపునిచ్చారు.
కర్రెగుట్టల నుంచి పలు గ్రామాల దిశగా రహదారి పనులు చకచకా సాగుతుండటంతో స్థానిక గిరిజన గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ పథకాలు నేరుగా తమ దరికి చేరుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల రాకతో భద్రతా భావం పెరిగిందని, కర్రెగుట్టలు ఇకపై మావోయిస్టుల స్థావరాలుగా కాకుండా అభివృద్ధికి కేంద్రాలుగా మారుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# నాకేదైనా జరిగితే ..ఇరాన్ ఔట్

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు



వాషింగ్టన్,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-** ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వ్యాఖ్యలు చేశారు. తాజాగా మరోసారి అదేతరహా హెచ్చరికలు చేశారు. కాగా.. డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు నిరసనలు చేపడుతున్నారు. దీంతో తమ దేశంలో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఆయతుల్లా అలీ ఖమేనీ ఆరోపించగా.. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతు పలుకుతున్న సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ (ఎసజీని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించింది. ఇక ఈ నిరసనల్లో 5వేల మంది మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 26వేల మంది వరకు అరెస్టయినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ నిందించారు.

# దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం

## సిఎం రేవంత్‌తో కలసి సదస్సుకు హాజరు



హైదరాబాద్,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మెగాస్టార్ చిరంజీవి తళుక్కుమన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీనటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. సదస్సుకు రావాలని ఆహ్వానించడంతో ఆయన కూడా హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను చిరంజీవి చూశారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ ..కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూశానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సిఎం అభినందనలు తెలిపారు.



# ఢిల్లీలో మరోమారు క్షీణించిన గాలి నాణ్యత

న్యూఢిల్లీ,**జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్ ):-** ఢిల్లీలో గాలి నాణ్యత మరింతగా క్షీణించాయి. గతంకంటే గాలి నాణ్యతలు కొంత మెరుగుపడినప్పటికీ.. ఎక్యూఐ స్థాయిలు వెరీపూర్ కేటగిరీలోనే కొనసాగతున్నాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఎక్యూఐ 339గా వద్ద నమోదైంది. దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వీటి స్థాయిల్ని వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. మంగళవారం ఎక్యూఐ 395 స్థాయిల వద్ద నమోదైంది. నిన్నటికంటే ఈరోజుకి గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయని సిపిసిబి వెల్లడించింది. కాగా, ఢిల్లీలో 30 వాతావరణ పర్యవేక్షణా కేంద్రాల్లో గాలి నాణ్యతలు 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదయ్యాయి. ఎనిమిది కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదైనట్లు సమీర్ యాప్ సమాచారం తెలిపినట్లు సిపిసిబి పేర్కొంది. ఇక ఢిల్లీలో జహంగిర్‌పూర్‌లో గాలి నాణ్యతలు పేలవంగా నమోదయ్యాయి. అక్కడ ఎక్యూఐ స్థాయిలు

# పశు వైద్య శిబిరాలను రైతులు వినియోగించుకోవాలి..

### ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని..





**మహానంది, జనవరి 21, (రిపబ్లిక్ న్యూస్)**
ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మహానంది మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని కోరారు. బుధవారం మండలంలోని సీతారామపురం గ్రామంలో పశు సంవర్ధకశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాడి రైతుల కోసం ప్రభుత్వం ఉచిత పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు. శిబిరంలో పశువులకు తనిఖీలు నిర్వహించి ఉచితంగా మందులు కూడా ఇస్తారని తెలిపారు. డా ' దుర్గా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ముఖ్యంగా శిబిరంలో పాడి పశు వులకు, లేగ దూడకు ఉచితంగా నట్టల నివారణ మందులు. ఎదకు రాని పశువులకు, చూడి కట్టని పశువులకు గర్భ పరీక్షలు నిర్వహించి అన్ని రకాల మిశ్రమాలను, మందులను అందజేస్తారని తెలిపారు. కాబట్టి పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిడి శ్రీనివాసరావు రావు నంద్యాల, ఏడి వెంకట సుబ్బారెడ్డి నంద్యాల, డాక్టర్ శివానంద్ గాజులపల్లి, స్థానిక టిడిపి నాయకులు బుడ్డారెడ్డి శేఖర్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ఆయుష్ యోగా కేంద్రం లో 98 మందికి 12 లక్షల విలువ గల

# కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేత..

**నంద్యాల జనవరి 21 ( రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలోని టౌన్ హాల్ ప్రక్కన ఉన్న మున్సిపల్ పార్కు లో ఆయుష్ యోగా కేంద్రంలో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో 12 లక్షల విలువగల కృత్రిమ అవయవాలను దివ్యాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు కాకుండా దాదాపు అర్హులైన కర్నూలు,నంద్యాల, ఆదోని,అనంతపురం తాడిపత్రి,ధర్మవరం నుండి కూడా దివ్యాంగుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు దాదాపు 98 మంది అర్హులకు 12 లక్షల విలువగల కృత్రిమ అవయవాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ దివ్యంగులకు ఇలాంటి సేవా కార్యక్రమాలు అందించడం చాలా శుభ పరిణామం అని భవిష్యత్తులో ఇంకా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసేందుకు కూడా తమ వంతు సహాయ సహకారాలు ప్రతి ఒక్కరు అందిస్తామని ఈ కార్యక్రమంలో తెలిపారు.

ఈ కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీ మాట్లాడుతూ తనకు కాలు ఫ్రాక్చర్ అవడం వల్ల దాదాపు మూడు నెలల పాటు ఎంతో ఇబ్బంది పడ్డారనన్న విషయాన్ని గుర్తు చేశారు మరి అలాంటప్పుడు శాశ్వతంగా దివ్యాంగులైన పరిస్థితి చాలా బాధాకరమైనటువంటి విషయాన్ని గ్రహించడం జరిగిందని తెలిపారు. దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను ఏర్పాటు చేసి వారికి అందించాలని నిర్ణయించుకున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జీ.రాకృష్ణారెడ్డి,రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు,నెరవాటి సత్యనారాయణ, తెలుగు దేశం పార్టీ నాయకులు 12వ వార్డు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్,నంద్యాల ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బింగుమల్ల శ్యాంసుందర్ గుప్తా,ఆయుష్ యోగ అధ్యక్షులు ఖండే ఆనంద్ గురూజీ,మాజీ అధ్యక్షులు రామచంద్రా రెడ్డి,జనరల్ సెక్రటరీ రామాంజనేయ ప్రసాద్, కర్నూలు బాలసుబ్రమణ్యం,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




ఈ కార్యక్రమానికి ఆర్థికంగా తాతిరెడ్డి తులసి రెడ్డి , గోళ్ళ రాజేష్ , సోమ సుబ్రహ్మణ్యం , పబ్బతి వేణు ఒక్కొక్కరు 30 వేల ప్రకారము గోళ్ళ సుదర్శన్, అనిల్ రెడ్డి పాలూరు రాజా షేగు నాగరాజు షోలే ట్రావెల్స్ గౌస్ వర్మ జ్యువెలర్స్ తదితరులు 15000 10000 6000 3000 ప్రకారం ఆర్థిక సాయం అందజేశారు వీరందరికీ భారత్ వికాస్ పరిషత్ తరపున హృదయపూర్వక తెలుపుకుంటున్నా మనీ ధన్యవాదాలు తెలిపారు

# పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చి దిద్దడం జరుగుతుంది

**ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు నింపేందుకు చర్యలు తీసుకుంటున్నాం -జిల్లాలో116 ఎకరాలలో పీఎం కుసుం ప్రాజెక్టు నిర్మాణం**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్ కు వివరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జనవరి 21,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్ కు సూచించారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమరావతి సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో పీఎం కుసుం, పీఎం సూర్య ఘర్ పథకాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.నంద్యాల జిల్లాలోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా, ట్రాన్స్కో అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో పీఎం సూర్య ఘర్




పథకానికి సంబంధించి 22,590 మంది ఎస్సీ, ఎస్టీల గృహాలపై సోలార్ వెలుగులు నింపేందుకు లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. ఈ పథకానికి సంబంధించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి వచ్చే జూన్ మాసం లోపల కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని సీఎస్ కు వివరించారు. పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా నంద్యాల జిల్లాను గ్రీన్ ఎనర్జీగా తీర్చి దిద్దడం జరుగుతుంది. ఇందుకు సంబంధించి ఎస్సీ ఎస్టీ కాలనీలలోని ఇళ్ల యజమానులకు పిఎం సూర్య ఘర్ పథకం పై అవగాహన కల్పించి ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు నింపడమే లక్ష్యంగా అధికారులకు నిర్దేశించామన్నారు.

నంద్యాల జిల్లాలో 116 ఎకరాలలో పీఎం కుసుం ప్రాజెక్టు నిర్మించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి 12 ఎకరాలు ప్రభుత్వ భూమి, 104 ఎకరాలు ప్రైవేటు భూమిలో పీఎం కుసుం ప్రాజెక్టును నెలకొల్పేందుకు చర్యలు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ పథకానికి సంబంధించి ఎటువంటి భూ సమస్య లేదని జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ కు నివేదించారు.




## స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, జనవరి 21,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా గారు బుధవారం కలెక్టరేట్ లోని తమ ఛాంబర్ నందు స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు, అనే ప్రభుత్వ క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా కోఆర్డినేటర్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు

# వేగవంతమైన అనుమతులు

### రూ.113.90 లక్షల రాయితీలకు కమిటీ ఆమోదం

**ఈ నెల 24వ తేదీ నందికొట్కూరులో జాబ్ మేళా -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, జనవరి 21,(రిపబ్లిక్ న్యూస్):**
సింగిల్ డెస్క్ విధానంలో అర్జీదారులు సమర్పించిన పరిశ్రమల అనుమతి దరఖాస్తులను నిర్ణీత గడువులోపే పరిష్కరించి, నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ రెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, జిల్లా



నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, వివిధ పరిశ్రమల స్థాపనకు అనుమతుల కోసం మొత్తం 1470 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 1465 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న పది దరఖాస్తుల విషయంలో అవసరమైన పత్రాలను అర్జీదారుల నుంచే సేకరించి, దరఖాస్తులను తిరిగి పంపకుండా పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీలు తదితర శాఖలు గడువులోపే అనుమతి ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లాలోని 10 పరిశ్రమల యూనిట్లకు రూ.113.90 లక్షల విలువైన రాయితీ ప్రయోజనాలను కమిటీ ఆమోదించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

**యువత నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

ఈనెల 24వ తేదీ నందికొట్కూరు పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో 20 ప్రముఖ కంపెనీలు హాజరవుతున్నాయని నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కళాశాలల్లో నిర్ణీత లక్ష్యాలను మించి జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, యువతి-యువకుల ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.




# అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలి

**కలెక్టరేట్ లో అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించిన రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్**

**అరకు కాఫీ కి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు**

**అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించి ఆరోగ్యంగా జీవించాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**






**నంద్యాల బ్యూరో, జనవరి 21,(రిపబ్లిక్ న్యూస్):**
అరకు కాఫీని ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు.బుధవారం కలెక్టరేట్ పీజీ ఆర్ఎస్ హాల్ ఆవరణంలో రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా ,జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ లతో కలిసి అరకు కాఫీ స్టాల్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు అరకు కాఫీకి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇది మన రాష్ట్రం నుంచి ఉత్పత్తి అవుతుందని మొదటగా రాష్ట్రంలోని ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ అరకు కాఫీకి అలవాటు పడే విధంగా చూడాలన్నారు. అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని చాలామంది అరకు కాఫీని ప్రోత్సహిస్తున్నారన్నారు. ఎంతో రుచికరంగా ఉండే అరకు కాఫీని ప్రతి ఒక్కరు సేవించాలన్నారు. డ్వాక్రా గ్రూపు సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వారికి కలెక్టరేట్లో స్థలం ఇచ్చి అరకు టీ స్టాల్ కొరకు లోన్ మంజూరు చేయించడం జరిగిందన్నారు. అరకు కాఫీ స్టాల్ నిర్వాహకులు కాఫీని క్వాలిటీగా రుచికరంగా చేసి ప్రజలకు విక్రయించాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ....అరకు కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉందని ప్రతి ఒక్కరూ అరకు కాఫీని సేవించి ఆరోగ్యంగా జీవించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అందరి మన్ననలు ప్రశంసలు పొందిన అరకు కాఫీని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గారు ప్రతి కలెక్టర్ కార్యాలయంలో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయించాలని సూచించడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంత స్వయం సహాయక సంఘ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో డిఆర్డిఏ, హార్టికల్చర్ వారి సపోర్టుతో ఈ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అరకు కాఫీ యూనిట్ కాస్ట్ మొత్తం 6 లక్షలు కాక అందులో 35% సబ్సిడీ ఇస్తూ మిగిలిన మొత్తాన్ని బ్యాంకు ద్వారా రుణం మంజూరు చేయించడం జరిగిందన్నారు. జిల్లా నలుమూలల నుంచి కలెక్టర్ కార్యాలయానికి వస్తున్న ప్రజలందరూ అరకు కాఫీ ని రుచి చూసి రూరల్ లవ్లీ వుడ్ ఆక్టివిటీస్ కు సపోర్టు ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రామునాయక్, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmail.com